

మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్స్క్రైబ్, లైక్,



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 44 | కర్నూలు | శనివారం మార్చి 21 2026 6

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi








# వాతావరణ పరిస్థితులపై రైతులను అప్రమత్తం చేయాలి

## అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం



అమరావతి,మార్చి 20(శ్రీచక్ర) : రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులపై రైతులకు, ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తూ, అప్రమత్తం చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. తద్వారా పంట నష్టం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని, పంట నష్టం జరిగినప్పుడు పూర్తిస్థాయిలో వివరాలు సేకరించాలని చెప్పారు. రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలు, వడగళ్ల వానలతో పంటలకు జరిగిన నష్టంపై గురువారం సీఎం చంద్రబాబు సమీక్ష జరిపారు. ఇప్పటి వరకు గాలివానలు, వర్షాలు, వడగళ్ల కారణంగా దెబ్బతిన్న పంట నష్టం వివరాల ను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా కృష్ణా, నెల్లూరు, శ్రీసత్యసాయి, ఎన్టీఆర్, అనంతపురం, మన్యం జిల్లాల్లోని 16 మండలాల్లో 89 గ్రామాల్లో వర్షాలతో పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు అధికారులు సీఎంకు వివరించారు. 384 హెక్టార్లలో వరి, 630 హెక్టార్లలో మొక్కజొన్న, 200 హెక్టార్లలో మినుము పంటకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. మొత్తం 1,215 హెక్టార్లలో సాధారణ పంటలు దెబ్బతినగా, 2,043 మంది రైతులు నష్టపోయి నట్లు చెప్పారు. అలాగే అనంతపురం, శ్రీసత్యసాయి, ఎన్టీఆర్ జిల్లాల్లోని ఉద్యాన పంటలపైనా అకాల వర్షాలు తీవ్ర ప్రభావం చూపాయని అధికారులు తెలిపారు.

# రాష్ట్రంలో ఎల్‌పిజి సమస్య రాకుండా చూడాలి

## ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టాలి: చంద్రబాబు

అమరావతి,మార్చి 20 ((శ్రీచక్ర) : రాష్ట్రంలో ఎల్పీజీ సమస్య తలెత్తకుండా చూడాలని అధికారుల ను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఇండక్షన్ స్టవ్‌లు, పీఎన్‌జీ, ఈవీ, ఇతర మార్గాలపై దృష్టి పెట్టాలన్నారు. గ్లోబల్ సప్లయ్ చైన్ దెబ్బతినక ముందే అప్రమత్తం కావాలని ఆదేశించారు. ఎల్పీజీ సరఫరాలో విద్యా సంస్థలు, ఆలయా లకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎల్పీజీ సరఫరా పై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహి ంచారు. పెట్రోల్, డీజిల్, ఎరువులకు లోటు రాకుండా కేంద్రంతో మాట్లాడాలన్నారు.మరో వైపు అకాల వర్షాలతో పంట నష్టంపై కలెక్టర్లతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. వర్షాలతో దెబ్బతిన్న పంటల వివరాలు తెలుసుకున్నారు. 12 జిల్లాల్లో మొక్కజొన్న, వరి, మినపకు నష్టం వాటిల్లిందని అధికారులు వివరించారు. దీని విలువ దాదాపు రూ.40 కోట్లుగా ఉంటుందని అన్నారు. 9 జిల్లాల్లో అరటి, బొప్పాయి, మిరప, మామిడి, బత్తాయి, నిమ్మకు నష్టం వాటిల్లిందని, దీని విలువ రూ.2 2.68 కోట్లుగా అంచనా వేసినట్లు చెప్పారు.



# ఎల్పీజిని ప్రజలకు అందుబాటులో ఉంచాలి

## అంతర్జాతీయ మార్కెట్‌లో అమ్మడానికి వీల్లేదు

## ఏపి హైకోర్టు కీలక ఆదేశాలు

అమరావతి,మార్చి 20(శ్రీచక్ర) :పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా దేశవ్యాప్తంగా వంట గ్యాస్ కొరత ఏర్పడిన నేపథ్యంలో హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. చమురు శుద్ధి సంస్థలు ఎల్పీజీని అంతరా ్జతీయ మార్కెట్లో విక్రయించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు కాన్ఫిడెన్స్ పెట్రోలియం ఇండియా లిమిటెడ్‌కు ఆదేశాలు జారీ చేసింది. దేశంలో ఎల్పీజీ కొరత ఉన్న సమయంలో చమురు శుద్ధి సంస్థలు అంతర్జాతీయ మార్కెట్లో విక్రయాలకు పాల్పడితే.. అది సామాన్య ప్రజలకు తీరని నష్టంతో పాటు కష్టాలను కలిగిస్తుందని కోర్టు స్పష్టం చేసింది. వినియోగదారులకు వంట గ్యాస్ సరఫరా చేసేందుకు వీలుగా గ్యాస్ను పంపిణీదారులకు మాత్రమే సరఫరా చేయాలని ఆదేశించింది.ంబెనీ ఖీ।జీట: ÷నీటజా ంబబిసన్గీ÷నీణా: శుక్రవారం దిన ఫలాలు.. ఈ రాశుల వారికి ధనయోగం పక్కా!దేశంలోని చమురు శుద్ధి కర్మాగారాలు ప్రొపేన్, బ్యూటేన్ నిల్వలను గరిష్టంగా ఎల్పీజీ ఉత్పత్తి కోసం ఉపయోగించడంతో పాటు ఉత్పత్తి చేసిన ఎల్పీజీని ప్రభుత్వ రంగ సంస్థలైన ఐఓసీఎల్, హెచ్పీసీఎల్, బీపీసీఎల్లకు అందుబాటులో ఉంచి.. దానిని కేవలం దేశీయ వినియోగదారులకు మాత్రమే సరఫరా చేయాలంటూ ఈ నెల 5న జారీ చేసిన స్వీయ ఉత్తర్వుల కఠిన అమలుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ వ్యవహారంలో కౌంటర్లు దాఖలు చేయాలని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ, కాన్ఫిడెన్స్ పెట్రోలియం ఇండియా లిమిటెడ్లను ఆదేశించింది. ఇందులో భాగంగా వారికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ 2కు వాయిదా వేసింది.




# జాబ్ ఫస్ట్ అనేది కూటమి లక్ష్యం

## 20లక్షల ఉద్యోగాల కల్పనకు కట్టుబడి ఉన్నాం

## ఏపీపీఎస్సీ ద్వారా 10,060 ఉద్యోగాలు భర్తీ

## మే 15 నుంచి అక్టోబరు వరకు వివిధ నోటిఫికేషన్లు

## ఉగాది ఉత్సవాల్లో సిఎం చంద్రబాబు వెల్లడి





అమరావతి,మార్చి 20(శ్రీచక్ర) (ఆర్ఎన్ఎ):ఏటా ఉగాది రోజున జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీ నెరవేరుస్తామని అన్నారు.ఏపీపీఎస్సీ ద్వారా 10,060 ఉద్యోగాలు భర్తీచేసేందుకు ఈసారి జాబ్ క్యాలెండర్ విడుదల చేసినట్లు ఆయన ప్రకటించారు. మే 15 నుంచి అక్టోబరు వరకు వివిధ నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగాలు భర్తీచేస్తామని వివరించారు. ఉగాది వచ్చడి జీవితాలను ప్రతిబింబిస్తుందని, షడ్రుచుల తరహాలో జీవితంలోనూ కష్టసుఖాలు ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. 2047 నాటికి తెలుగుజాతిని అగ్రస్థానంలో నిలిపేలా సంకల్పం తీసుకుని ముందడుగు వేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురువారం నిర్వహించిన శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకల్లో సీఎం పాల్గొన్నారు. యువతకు ఉద్యోగ కల్పనకు అత్యధిక ప్రాధాన్యమిస్తున్నాం. ఇప్పటివరకు 30,607 మందికి ప్రభుత్వోద్యోగాలు ఇచ్చాం. ప్రైవేటురంగంలో 6.28 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాం' అని సీఎం వివరించారు.జాబ్ ఫస్ట్ అనేది కూటమి ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీనికి ఉగాది కానుకగా విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌ను జత చేశారు. 'శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా వివిధ ప్రభుత్వశాఖల్లో 10,060 ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం. మే 15 నుంచి అక్టోబరు 15 వరకు వీటి నోటిఫికేషన్లు విడుదల చేస్తాం. ఉద్యోగార్థులు సన్నద్ధత, ప్రతిభతో అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరుతున్నాను' అని అందులో పేర్కొన్నారు. మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, కందుల దుర్గేష్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి సీఎం పంచాగశ్రవణం చేశారు. సంగీత, సాహిత్య, కళారంగాల్లో విశేషకృషి చేసిన 38 మందికి కళారత్న, 112 మందికి ఉగాది పురస్కారాలు సీఎం అందించారు. వ్యవసాయ, ఉద్యాన, తితిదే పంచాంగాలు, సాంస్కృతికశాఖ, శిల్పారామం వార్షిక కార్యక్రమాల క్యాలెండర్లను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. 'మన పండగలు, ఆచారాల్లోనే సైన్స్ ఉంది. వాస్తు, సూర్య నమస్కారాలు ఇలాంటివే. యోగా, నేచురోపతి కూడా ప్రకృతి నుంచి వచ్చినవే. విలువలతో జీవనం గడిపేవారికి ఉన్న ఆనందం మరెవరికీ ఉండదు. మనకంటే విదేశాల్లోని ప్రవాసాంధ్రులు మన సంస్కృతీ సంప్రదాయాలు పాటించి బ్రాండ్ అంబాసిడర్లుగా మారారు. రాష్ట్రంలో ప్రతి వ్యక్తికీ ఆర్థిక, సామాజిక, ఆరోగ్యభద్రత అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. దివ్యాంగ శక్తి, స్త్రీశక్తి పథకాలతో దివ్యాంగులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ఎంతో ఆనందాన్ని కలిగించింది. సంపన్నులైన 10శాతం మంది సమాజంలో అట్టడుగున ఉన్న 20శాతం మందిని ఆదుకునేలా పీ4 కార్యక్రమాన్ని చేపట్టాం. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసి జాతికి అంకితమిస్తాం. దీనివల్ల కృష్ణా డెల్టాకు, విశాఖకు గ్రావిటీతో నీళ్లు వెళతాయి. తాగు, సాగునీటికి, పరిశ్రమలకు అవసరమైన నీటిని సరఫరా చేసేలా నీటి యాజమాన్య చర్యలు చేపడుతున్నాం. వేసవికి ముందే రాష్ట్రంలోని జలాశయాల్లో 65శాతం మేర నీటి నిల్వలు ఉన్నాయి. 2024కు ముందు ఐదేళ్లూ ఎవరూ సంతోషంగా పండగలు చేసుకునే పరిస్థితి లేదు. ఎక్కడ చూసినా భయం, విధ్వంసం, దారుణాలు జరిగాయి. ఇప్పటికీ కుట్రలు చేస్తున్న అలాంటి దుష్టుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.



# అకాల వర్షంతో అన్నదాతల కుదేలు

## దెబ్బతిన్న పలు రకాల పంటలు

## భారీగా నష్టపోయామని ఆందోళన

## రైతులను ఆదుకుంటామన్న మంత్రి అచ్చన్నాయుడు



అమరావతి,మార్చి20(శ్రీచక్ర) అకాల వర్షాలకు పంట నష్టపోయిన ప్రతి రైతుకూ సాయం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. అకాల వర్షాల నేపథ్యంలో ఉన్నతాధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రాబోయే 3-4 రోజులు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వడగళ్లతో కూడిన అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతుల్ని అప్రమత్తం చేయాలని అచ్చెన్నాడు చెప్పారు. దెబ్బతిన్న పంటల వివరాలు సేకరించాలని అన్నారు. అధికారులు నష్టం వివరాలను ఎప్పటికప్పుడు సేకరించాలని సూచించారు. ఇకపోతే వరుసగా రెండో రోజూ అకాల వర్షాలు కురవడంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పంటలకు నష్టం వాటిల్లిందని అన్నదాతలు కన్నీరు మున్నీరు అవుతున్నారు. గురువారం కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల పిడుగులతో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు, ఒకటి, రెండుచోట్ల భారీవర్షాలు కురిశాయి. గంటకు 40 నుంచి 50, అప్పుడప్పుడు 60 కి.మీ. వేగంతో గాలులు వీచాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి, జి.మాడుగులలో వడగళ్లు పడ్డాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలో గురువారం కురిసిన మోస్తరు వర్షాలకు మొక్కజొన్న, మినుము, పెసర పంటలు మళ్లీ తడిచాయి. తడిచిన కారణంగా కాయలు రాలిపోతాయని, మినుము రంగుమారిపోతుందని, గింజలు రంగు మారిపోతాయని, రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని నందిగామ, పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం మండలాల్లో మొక్కజొన్న పంట నేలవాలింది. లంక భూముల్లో కోత అనంతరం ఆరబెట్టిన మిర్చి పంట, ఉడకబెట్టి ఆరబోసిన పసుపు తడిచిపోయాయి. నెల్లూరు జిల్లాలో బుధ, గురువారాల్లో రాత్రిపూట పిండెలు నేలరాలాయి. రాపూరు మండలం గోనుపల్లిలో వడగండ్ల వానకు దాదాపు 100 ఎకరాలకుపైగా వరి నేలవాలింది. రాంకూరు, గరిమెనపెంట గ్రామాల్లోని 100 ఎకరాల్లో మామిడి తోటల్లోని నిమ్మ తోటల్లో పండ్లు రాలిపోయాయి.

# సెట్టింగ్ పూజలు జగన్‌కు అలవాటు

## డిక్లరేషన్ ఇవ్వని నైజం జగన్‌ది

## మండిపడ్డ మంత్రి పార్థసారథి

అమరావతి,మార్చి20(శ్రీచక్ర) జగన్ ఆలయాలకు వెళ్లకుండా ఇంట్లోనే సెట్టింగ్‌లు వేసి పూజలు చేస్తున్నట్లు నటించడం అలవాటుగా మారిందని మంత్రి పార్థసారథి విమర్శించారు. అబ్దుల్ కలాం వంటి మహానుభావులు సంప్రదాయాలను గౌరవించి డిక్లరేషన్ ఇచ్చారని.. కానీ జగన్ ఎప్పుడూ ఆ పని చేయలేదన్నారు.ఈ మమేరకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర విమర్శలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. 'హిందూ ధర్మాన్ని భక్షించే వారే 'హిందూ ధర్మ రక్ష' అని సాక్షి పత్రికలో ప్రకటనలు ఇవ్వడం హాస్యాస్పదం' అని వ్యాఖ్యానించారు. పండుగల సమయంలో ప్రజలందరికీ మేలు జరగాలని కోరుకోకుండా.. కేవలం జగన్ బాగుండాలని మాత్రమే కోరుకోవడమే వైసీపీ నైజమని ఆరోపించారు. గత ఐదేళ్లలో హిందూ సంప్రదాయాలను గౌరవించిన దాఖలాలు లేవని, కల్తీ నెయ్యితో లడ్డూ తయారీ ద్వారా భక్తుల మనోభావాలను దెబ్బతీశారని మంత్రి ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తు, యువత ఉపాధి విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మండిపడ్డారు. వైసీపీ హయాంలో గ్రాడ్యుయేట్ నిరుద్యోగం 24 శాతానికి చేరి దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. గత 20 నెలల్లో 6,28,347 ఉద్యోగ అవకాశాలు కల్పించి దేశంలోనే ఏపీ రికార్డు సృష్టించిందని మంత్రి అన్నారు. ప్రతి ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారని చెప్పారు. 2026 ఫిబ్రవరి 28 నుంచి దివ్యాంగులకు సిటీ బస్సులు, పల్లె వెలుగు బస్సుల్లో ఉచితం ప్రయాణం.. ఇతర బస్సుల్లో 50 శాతం రాయితీ అమలు చేస్తున్నామని తెలిపారు. దివ్యాంగుల పెన్షన్‌ను రూ.3,000 నుంచి రూ.6,000కు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. రంజాన్ సందర్భంగా మౌజన్లకు రూ.45 కోట్లు తక్షణమే అకౌంట్లలో విడుదల చేశామని మంత్రి వెల్లడించారు

శ్రీచక్ర

శనివారం మార్చి 21 2026

# సంపాదకీయం

## ముందస్తు చర్యలతో భారత్ స్థిరం

గల్ఫ్ యుద్ధం కారణంగా అత్యంత ప్రభావితం అయ్యే దేశాల్లో భారత్ కూడా ఒకటి. మన దేశంలో చమురు, ఎల్పీజీ వినియోగం పెరిగిన కారణంగా మన గల్ఫ్ దేశాలపై ఆధారపడి ఉన్నాం. దీంతో మనం కూడా ప్రభావితం అవుతున్నాం. 90 శాతం చమురు, ఎల్పీసీ 60 శాతం, ఎల్ఎన్జీ 50 శాతం దిగుమతి చేసుకుంటున్నాం. పూర్తిగా గల్ఫ్గా, చమురు ఉత్పత్తి దేశాల్లో ఉద్రిక్తతలు నెలకొన్నా. బ్యాదల్ మాండెల్, ఆర్మ్యాజ్ జలసంధిలో ఇబ్బందులు వచ్చినా ప్రభావితం అవుతున్నాం. కానీ తట్టుకుని నిలబడుతున్నాం.భారత్ గల్ఫ్ దేశాల నుంచి 90% క్రూడ్ ఆయిల్, 60% ఎల్పీజీ, 50% ఎల్ఎన్జీ దిగుమతి చేస్తోంది, ఇది రోజువారీ వినియోగాన్ని 5 మిలియన్ బ్యారెళ్లకు చేర్చింది. బ్యాబ్ ఎల్ మండబ్, స్ట్రెయిట్ ఆఫ్ హార్మ్యాజ్ జలసంధుల్లో దాడులు జరిగినా, రోజుకు 7?8 మిలియన్ బ్యారెళ్ల సరఫరా దెబ్బతింటుంది. ధరలు 20% పెరిగి బ్యారెల్కు 95 డాలర్లు దాటింది. దీని వల్ల దిగుమతి ఖర్చు వారానికి రూ.15 వేల కోట్లు పెరిగింది. భారత్ ముందస్తున ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టింది. ఎక్కువ నిల్వలు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. 25 రోజులకు సరిపోయే క్రూడ్ నిల్వలు, ఎల్పీజీ 30 రోజులకు, పెట్రోల్, డీజిల్ 25 రోజులకు, ఎల్ఎన్జీ పది రోజులకు సరిపడా నిల్వలు ఉన్నాయి. వీటిని జాగ్రత్తగా వాడుకోవడం ద్వారా ప్రస్తుతం క్రైసిస్ నుంచి బయటపడే వీలు ఉంటుంది.భారత్ మూడు రకాలుగా ప్రయత్నం చేస్తోంది. వ్యూహాత్మక ప్రణాళికలు రూపొందిస్తోంది. రష్యా నుంచి 30 బిలియన్ బ్యారెళ్ల ఇంధనం దిగుమతి చేసుకుంటున్నాం. అంగోలా నుంచి 3.4 మిలియన్ బ్యారెళ్లు, కాంగో నుంచి 1.3 మిలియన్ బ్యారెళ్ల ఆయిల్ దిగుమతి చేసుకుంటున్నాం. వీటిద్వారా మనపై యుద్ధ ప్రభావం తగ్గించుకుంటున్నాం. ఒక దేశంపై ఆధారపడకుండా 40 దేశాల నుంచి చమురు కొంటున్నాం. ప్రస్తుతం యుద్ధం జరుగుతున్న గల్ఫ్ దేశాల నుంచి 70 శాతం చమురు ఆగిపోయింది. అయినా ఇబ్బంది లేదు. దౌత్యపరంగా ఇరాన్తో మాట్లాడడంతో మన ఓడలు సురక్షితంగా భారత్కు వస్తున్నాయి.మోదీ అధికారంలోకి వచ్చాక మన స్ట్రాటజిక్ రిజర్వులు పెంచేందుకు ఇండియన్ స్టాటజిక్ పెట్రోలియం రిజర్వ్ లిమిటెడ్ అనే కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. దేశంలో మూడు ప్రాంతాల్లో చమురు నిల్వ చేస్తోంది. అండర్గ్రౌండ్లో పెద్ద ఎత్తున చమురు నిల్వలు చేస్తోంది. భూమి ఉపరితలం నుంచి 500 మీటర్ల లోపల స్టోరేజీ కెపాసిటీ ఉంది. 10 ఏళ్ల క్రితం విశాఖపట్టణంలో ఏర్పాటు చేశారు. తర్వాత తమిళనాడులోని పాదూర్లో రిజర్వులు ఏర్పాటు చేశారు. కర్ణాటకలోని మంగళూరులో కూడా నిర్వలు ఏర్పాటు చేశారు. విశాఖపట్టణంలో 60 మిలియన్ టన్నుల నిల్వల సామర్థ్యం ఉంది. మంగళూరులో 20 వేల టన్నులు, పాదూరులో కూడా 20 వేల టన్నులు నిల్వ సామర్థ్యం ఉంది.వార్షికంగా మనకు 31 మి.టి ఎల్పీజీ అవసరం ప్రస్తుతం 20% కొరత ఉన్నా, కమర్షియల్ (హోటల్స్, ఇండస్ట్రీలు) వాడకంపై 25% కోత పెట్టి 80% గృహావసరాలు (10 మి.టి.) రక్షించారు. 2014లో మోదీ అధికారంలోకి వచ్చాక గ్యాస్ కనెక్షనుల గణనీయంగా ఇచ్చారు. ప్రస్తుతం 33 కోట్ల కనెక్షన్లు ఉన్నాయి. బాటలింగ్ స్టేషన్లు 23 మెట్రిక్ టన్నులకు పెంచారు. ఈ స్టేషన్లు 186 నుంచి 210కి పెంచాం. ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు 13 వేల నుంచి 25 వేలకు పెరిగారు. వాడకం పెరిగింది. అందుకు తగినట్లుగా ఉజ్వల్ యోజన కింద గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారు. ఒడిదుడుకులు ఉన్నా భారత్ తట్టుకుంటోంది.మిగతా దేశాలతో పోలిస్తే మనం ప్రభావితం కావడం లేదు. పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ మాత్రం తీవ్రంగా ప్రభావితం అవుతున్నాయి. మోదీ ప్రభుత్వ ముందచూపు ఇప్పుడు మనల్ని సురక్షితంగా ఉంచింది.పెరుగుతున్న ఇంధన ధరలు, అంతర్జాతీయ మార్కెట్లో మారుతున్న పరిణామాల నేపథ్యంలో, కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. గ్యాస్ వినియోగాన్ని పొదుపుగా చేయాలని ఆమె చేసిన సూచనలు ఆసక్తిని రేపుతున్నాయి. ప్రజలు గ్యాస్ వినియోగాన్ని వీలైనంత వరకు తగ్గించుకోవాలని, పొదుపు పాటించాలని కోరారు. ఇది కేవలం ఆర్థిక పొదుపు కోసమే కాకుండా, దేశ ఇంధన భద్రత దృష్ట్యా కూడా అవసరమని ఆమె పేర్కొన్నారు.ఉక్రెయిన్–రష్యా, ఇరాన్–అమెరికా మధ్య జరుగుతున్న ఉద్రిక్తతల వల్ల ప్రపంచవ్యాప్తంగా సహజ వాయువు సరఫరాపై ప్రభావం పడింది. దిగుమతి చేసుకునే గ్యాస్ ధరలు భారీగా పెరగడంతో ప్రభుత్వంపై భారం పడుతోంది. దేశీయంగా గ్యాస్ నిల్వలను సమర్థవంతంగా నిర్వహించాలంటే వినియోగదారులు కూడా తమ వంతు బాధ్యతగా అనవసర వినియోగాన్ని తగ్గించాలని ఆమె సూచించారు. వంట గ్యాస్ పై ఆధారపడటం తగ్గించి, సౌర శక్తి లేదా ఇతర పునరుత్పాదక ఇంధన వనరుల వైపు ప్రజలు మళ్లాలని ఆమె కోరారు.పారిశ్రామిక రంగంలో కూడా గ్యాస్ వాడకంలో అత్యాధునిక సాంకేతికతను వాడి వృథాను అరికట్టాలని ఆమె కోరారు. ఇప్పటికే గ్యాస్ సిలిండర్ ధరలు సామాన్యుడికి భారంగా మారాయని, ఇలాంటి సమయంలో వినియోగం తగ్గించుకోమనడం ఎంతవరకు సమంజసం అని కొందరు ప్రశ్నిస్తున్నారు. అయితే, భవిష్యత్ అవసరాల దృష్ట్యా పొదుపు పాటించడం మంచిదేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ యంత్రాంగం నుంచి వచ్చిన ఈ సూచన, రాబోయే రోజుల్లో ఇంధన కొరత ఏర్పడే అవకాశం ఉందనే సంకేతాన్ని ఇస్తోంది. అటు ప్రభుత్వం సబ్సిడీల భారాన్ని తగ్గించుకోవాలని చూస్తుంటే, ఇటు సామాన్యుడు మాత్రం ధరల సెగతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాడు

# సిక్కోలు జిల్లా కేంద్రంలో డిజిటల్ అరెస్ట్ వలలో చిక్కిన విశ్రాంత డీఎమ్డహెచ్ఓ కృష్ణ మోహన్

**ముంబై పోలీసులమంటూ కేటుగాళ్ల బెదిరింపులు**
**హ్యూమన్ ట్రాఫికింగ్ కేసులో ఇరికిస్తామంటూ బ్లాక్ మెయిల్**
**'సెక్యూరిటీ బాండ్' పేరిట దఫదఫాలుగా రూ.56 లక్షల దోపిడీ**
**శ్రీకాకుళం టూటౌన్ పీఎస్ లో కేసు నమోదు**

శ్రీకాకుళం : శ్రీకాకుళం జిల్లాకేంద్రంలో మరో భారీ సైబర్ మోసం వెలుగుచూసింది. 'డిజిటల్ అరెస్ట్' పేరుతో సైబర్ కేటుగాళ్లు ఓ విశ్రాంత ఉన్నతాధికారిని బురిడీ కొట్టించి అక్షరాలా రూ.56 లక్షలు కాజేశారు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శ్రీకాకుళం నగరంలోని పీఎన్ కాలనీకి చెందిన విశ్రాంత జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కృష్ణమోహన్ ఈ సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుని భారీ మూల్యం చెల్లించుకున్నారు. సైబర్ నేరగాళ్లు కృష్ణమోహన్ కు ఫోన్ చేసి తాము ముంబై పోలీసులమని పరిచయం చేసుకున్నారు. "మీకు హ్యూమన్ ట్రాఫికింగ్ (మానవ అక్రమ రవాణా) ముఠాతో సంబంధాలు ఉన్నాయి. మీపై కేసు నమోదైంది. మిమ్మల్ని డిజిటల్ అరెస్ట్ చేస్తున్నాం" అంటూ తీవ్రస్థాయిలో బెదిరించారు. తనకు అలాంటి వారితో ఎలాంటి సంబంధం లేదని, తాను ఎలాంటి తప్పు చేయలేదని కృష్ణమోహన్ ఎంత మొత్తుకున్నా వారు వినిపించుకోలేదు. ఈ కేసు నుంచి బయటపడాలంటే 'సెక్యూరిటీ బాండ్' కింద వెంటనే నగదు చెల్లించాల్సిందేనని, లేకపోతే అరెస్ట్ చేసి జైలుకు పంపుతామని భయభ్రాంతులకు గురిచేశారు. దీంతో ఆందోళనకు గురైన కృష్ణమోహన్ వారు చెప్పిన విధంగా గత ఏడాది డిసెంబరు 17 నుంచి పలు దఫాలుగా బ్యాంక్ ఖాతాలకు నగదు బదిలీ చేశారు. ఇలా ఏకంగా రూ.56 లక్షల వరకు సైబర్ నేరగాళ్లు సూచించిన ఖాతాల్లో జమ చేశారు.

కుటుంబ సభ్యుల ఆరాతో వెలుగులోకి..

కొద్దిరోజులపాటు ఈ విషయాన్ని గోప్యంగా ఉంచిన బాధితుడు, చివరకు తన భార్యకు తెలియజేశారు. కుటుంబ సభ్యులు అప్రమత్తమై దీనిపై ఆరా తీయగా ముంబైలో ఎలాంటి కేసు లేదని, ఇది పూర్తిగా 'డిజిటల్ అరెస్ట్' పేరుతో దేశవ్యాప్తంగా జరుగుతున్న మోసమని నిర్ధారించుకున్నారు. వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. అనంతరం బాధితుడు కృష్ణమోహన్ శ్రీకాకుళం టూటౌన్ పోలీసులను ఆశ్రయించారు. సైబర్ మోసంపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ మేరకు టూటౌన్ ఎస్ఐ మధుసూదనరావు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# 628,342 ఉద్యోగాలు 20 నెలల్లో ఇచ్చారు

**టీడీపీ నేతలు**

తిరుపతి,జాబ్ క్యాలెండర్ ప్రకటించారు నారా లోకేష్. యువత మెరిట్ ట్రాన్స్పరెన్సీ టిడిపి కట్టుబడి ఉంది దానికే జాబ్ క్యాలెండర్ అనౌన్స్ చేసామని టీడీపీ నేత పనబాక లక్ష్మి అన్నారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. లోకేష్ పాదయాత్ర చేసినప్పుడు చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు సమస్యలు యువతీ యువకుల సమస్యలు ఏపీ జిల్లాలో ఏ ఏ ప్రాముఖ్యత ఇవ్వాలి అక్కడ ఏ ఇండస్ట్రీస్ పెడితే ఉపయోగపడుతుంది అని ఆలోచనతో జరిగింది. మొట్టమొదటి సంతకం డీఎస్సీ మీద చేస్తామన్నారు అలాగే విద్యాశాఖ మంత్రి అవ్వగానే 3000 పైచిలుకు ఉద్యోగాలకు సంతకం చేశారు. దావుస్ పర్యటనలో 23 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చి 25 లక్షలు ఉద్యోగాలని ఏర్పాటు చేశారు ఆ ఘనత కుటుంబ ప్రభుత్వానిదే. 628,342 ఉద్యోగాలు 20 నెలల్లో ఇచ్చారు విద్య పోలీస్ యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న యూనివర్సిటీ పోస్టులు 1500. ఇచ్చిన హామీలన్నింటినీ కూడా పూర్తి చేస్తున్నాం దివ్యాంగులకు కూడా ఉచిత బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశాం, 6000 పెన్షన్ ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ లో భాగంగా డబ్బులను బ్యాంకులో వేశాను బియ్యం కిసాన్ కింద కూడా రైతులకు అకౌంట్లులో వేశాం. స్వయం అనే బ్రాండ్ ద్వారా మహిళా సాధికారతకు పెద్దపీట వేశారని అన్నారు.శ్యాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ ఎదురు చేస్తున్న నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ను విడుదల చేశారు హోం శాఖ విద్యాశాఖ ఆయుర్ ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ విభాగం సంబంధించి 20 ఏళ్లుగా నియామకాలు లేక ఇబ్బంది పడుతున్న చాక్ అన్నింటిలో మొదటగా గుర్తించి ముందుకెళ్లారు. పాట అన్నింటిని కూడా లీగల్ గా క్లియర్ చేసి జాబ్ కేలండర్ రిలీజ్ చేశారు. గతంలో జాబ్ క్యాలెండర్ అని చెప్పి నాలుగు గీసుకోవడానికి కూడా లేని క్యాలెండర్ విడుదల చేశారు ఆపద్దే మేము పోరాటం చేసాం. 28 రోజులు పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేశాం. రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి మాటిచ్చి ఎందుకు భర్తీ చేయలేదు. ఆక్రెడీ నియామకాలు చేసిన జాబ్స్ ని గుర్తించి వాటి జాబ్ కలలో చేశారు. ఆగస్టు నెలలో ఏ నియామకాలు అక్టోబర్లో ఏ నియామకాలు గ్రూప్ 1 గ్రూప్ 2 సంబంధించి ఏ నియామకాలు నోటిఫికేషన్ కు సంబంధించి ఎప్పుడు విధులు చేస్తావు అనే వాటిని చాలా క్లారిటీగా ఇచ్చాం. గతంలో డీఎస్సీ 16000 పోస్టులకు పైగా ఇచ్చాం 125 కేసులు ఉన్నాయో హైకోర్టులో 93 సుప్రీంకోర్టులో 10 కేసులు వేసి బీఎస్సీ ని ఆపాలని చూస్తే దాన్ని సాధించాం. ఉన్నత విద్యా మండల్లో ఉన్నటువంటి సమస్యలను క్లియర్ చేసి జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేశాం సత్యకుమార్ యాదవ్ కూడా 300కు పైగా హెల్త్ మిగిలిన శాఖలన్నింటిలో కూడా దీంట్లో యాడ్ చేస్తూ ముందుకు వెళ్తున్నాం. 6500 పోస్టులకు సంబంధించినటువంటి కానిస్టేబుల్ లకు స్కాలర్షిప్ తో పాటు నియామక పత్రాలు ఇచ్చాం. వైయస్ ప్రభుత్వం లో జాబ్ క్యాలెండర్ గురించి వెళ్లి అడిగితే రేప్ కేసు అత్యాయత్నం కేసు నమోదు చేశారు. గత ప్రభుత్వం 19 కేసులు జాబ్ క్యాలెండర్ మీద నిరుద్యోగ యువతీ యువకులపై కేసులు బనాయించారని అన్నారు.గతంలో జాబ్ క్యాలెండర్ అడిగితే 11 మంది రౌడీ షీట్లను ఓపెన్ చేశారు. బైజున్ కి విద్యాశాఖ తలకపెట్టారు ఆ పొద్దుపొద్దున కేసులు రామ పక్ష విద్యార్థితనంగానే పిడిఎఫ్ మీద కానీ ఏ విద్యార్థి సంఘాల మీద కేసును పెట్టిన వెంటనే తొలగించాము. ఒక్క సాక్షి పేపర్ తప్ప మిగతా అందరూ జాబ్ కేలండని స్వాగతించారని అన్నారు.డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉగాది ఏ విధంగా అయితే కొత్త జీవితం లోకి అడిగిడుతుందో అదే విధంగా నారా లోకేష్ 10 వేల పోస్టులు రిలీజ్ చేసి జాబ్ క్యాలెండర్ ద్వారా యువతకు ఆనందం కలిగించారు. రాష్ట్రంలో యువతకు ఇదొక మేలుకొలుపు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి యువకులు అభివృద్ధి పనులు ముందుకు వెళ్తారు. యువగళంలో ఇచ్చిన మాటను పూర్తిస్థాయిలో నిలబెట్టుకుని ఉగాదికి అదేవిధంగా ఇచ్చిన మాటని నెరవేర్చారు. వైసిపి ప్రభుత్వం కూల్చే ప్రభుత్వం అయితే నిలబెట్టి కట్టేటువంటి ప్రభుత్వం మాది. గతంలో ఇచ్చిన హామీలు కన్నా ఎక్కువగా పనులు చేసి చూపిస్తున్నటువంటిది ఎన్డీఏ కూటమి. యువత అన్ని విధాల ముందుగా ఉండాలని ప్రయత్నం చేస్తున్నటువంటి నాయకుడు మా యువనేత నారా లోకేష్. యువ నాయకుడు నారా లోకేష్ కు ధన్యవాదాలని అన్నారు.

# హతిరాం బాబాజీ మందిరాన్ని సందర్శించిన షెడ్యూల్డ్ ట్రైబ్స్ చైర్మన్ అంతర్ సింగ్ ఆర్యతిరుపతినేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ చైర్మన్ అంతర్ సింగ్ ఆర్య

తిరుపతి వేదాంతపురం విద్యుత్ నగర్లో నిర్మాణంలో ఉన్న శ్రీ బాలాజీ హతిరాం బాబాజీ మందిరాన్ని గురువారం సందర్శించారు. శ్రీ వేంకటేశ్వర స్వామి పరమ భక్తుడైన హతిరాం బాబాజీ ఆశయాల మేరకు, శతాబ్దాలుగా కొనసాగుతున్న ఆధ్యాత్మిక పరంపరలో భాగంగా, బంజారా సోదరులు నిర్మిస్తున్న ఈ ఆలయాన్ని పరిశీలించి ఆయన హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఢిల్లీలో నేషనల్ ప్రధాన కార్యదర్శి భుక్యా శివానాయక్ వినతి మేరకు తిరుపతి వచ్చి స్వయంగా ఆలయాన్ని సందర్శించిన ఆయన, దేశవ్యాప్తంగా ఉన్న హతిరాం బాబాజీ ఆస్తుల పరిరక్షణతో పాటు, మందిరానికి అవసరమైన సదుపాయాలు, కాటేజీలు, భూమి కేటాయింపు విషయాల్లో న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిటిడబ్ల్యూ అధికారులు, హతిరాం బాబాజీ పరిరక్షణ కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి భుక్యా శివానాయక్, బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంజనేయులు, జిల్లా అధ్యక్షులు వెంకట్రామ్ నాయక్, భుక్యా కిషోర్ నాయక్, దుంగవత్ రమేష్ నాయిక్, నారాయణ్ స్వామి నాయిక్, చలపతి,



# ఇంటిగ్రేటెడ్ స్కూల్ టెండర్లలలో గోల్ మాల్

**టెండర్లను ఎక్సెస్ లో ఇస్తున్నారు**
**హరీష్ రావు**



హైదరాబాద్,బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు మంజూరు చేయడం లేదు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు, బీజేపీ ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో కూడా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేశారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. ప్రతీ ఇంటిగ్రేటెడ్ స్కూల్ టెండర్ ఎక్సెస్లో ఇస్తున్నారు. 9 స్కూల్ నిర్మాణ కాంట్రాక్టులు కెఎల్ఎస్ఆర్ కంపెనీకి ఇచ్చారు. అత్యధికంగా కొండా సురేఖ నియోజకవర్గంలో 4 99, దామోదర రాజనర్సింహ నియోజకవర్గంలో 4.99 శాతం ఎక్సెస్కు టెండర్లు కట్టబెట్టారని అయన అన్నారు. రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు నియజకవర్గాలలో 4.95% ఎక్సెస్లో టెండర్ కట్టబెట్టారు. జూపల్లి కృష్ణారావు నియోజకవర్గంలో 4.77, కోమటిరెడ్డి వెంకటరెడ్డి నియోజకవర్గంలో 4 87, స్పీకర్ గడ్డం ప్రసాద్ నియోజకవర్గంలో 4.89, శ్రీధర్ బాబు నియోజకవర్గంలో 4.89 శాతం ఎక్సెస్కు టెండర్లు కట్టబెట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఇవ్వలేదు కానీ, బీఆర్ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ పార్టీకి వెళ్లిన వారికి ఇచ్చారని అన్నారు. కేసీఆర్ హయాంలో అన్ని పథకాలు అన్ని నియోజకవర్గాల్లో సమానంగా అమలు చేశాం. ఈ అంశంపై అసెంబ్లీలో మాట్లాడతానని అన్నారు.

# కోదండరాం, అమీర్ అలీ ఖాన్లకు సుప్రీంకోర్టులో చుక్కెదురు

హైదరాబాద్,గవర్నర్ కోటా ఎమ్మెల్సీలు కోదండరాం, అమీర్ అలీ ఖాన్ లకు సుప్రీం కోర్టులో చుక్కెదురయింది. తెలంగాణ హైకోర్టు తమపై విధించిన సస్పెన్షన్ ఎత్తివేసి శాసనమండలి సమావేశాల్లో పాల్గొనేలా తమకు అవకాశం ఇవ్వాలని సుప్రీంకోర్టులో ఇద్దరూ పిటిషన్ దాఖలు చేసారు. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రస్తుత దశలో తాము మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని, మీరు ముందు హైకోర్టుకు ఎందుకు వెళ్లలేదని, హైకోర్టులో పిటిషన్ వేసి వాళ్లు కొట్టివేస్తే ఇక్కడికి రండి అంటూ సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. దీంతో కనీసం మరొక వాయిదా వేయాలని పిటిషనర్ల తరపు న్యాయవాదులు కోరగా, ఏప్రిల్ 22వ తేదీకి తదుపరి విచారణను వాయిదా వేసింది.

# గ్రేటర్ లో కోర్ అర్బన్ యాక్ట్

హైదరాబాద్, మార్చి20 (న్యూస్ పల్స్)తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మహా నగరాభివృద్ధి కోసం దశాబ్దాల కాలం నాటి పాత చట్టాలను పక్కన పెట్టి, అత్యంత శక్తివంతమైన కోర్ అర్బన్ రీఫార్మ్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ చట్టాన్ని తీసుకువస్తోంది. ప్రస్తుతం అమలులో ఉన్న జీహెచ్ఎంసీ చట్టం స్థానంలో రాబోయే ఈ కొత్త చట్టం, నగర పాలనలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. ప్రధానంగా అక్రమ కట్టడాల నియంత్రణ, చెరువుల సంరక్షణ , విపత్తు నిర్వహణను ఒకే గొడుగు కిందికి తీసుకురావడమే ఈ చట్టం ప్రధాన ఉద్దేశ్యం.ఈ కొత్త చట్టం ద్వారా హైడ్రా కు తిరుగులేని చట్టబద్ధమైన అధికారాలు లభించనున్నాయి. ఇప్పటివరకు అక్రమ నిర్మాణాల కూల్చివేతకు హైడ్రా అధికారులు ఇతర మునిసిపల్ విభాగాలపై లేదా రెవెన్యూ అధికారుల నోటీసులపై ఆధారపడాల్సి వచ్చేది. కానీ కోర్ చట్టం అమలులోకి వస్తే, హైడ్రా నేరుగా అక్రమ నిర్మాణదారులకు నోటీసులు జారీ చేసే అధికారంతో పాటు, తక్షణమే కూల్చివేతలు చేపట్టే విచక్షణాధికారాలను కూడా పొందుతుంది. దీనివల్ల కాలయాపన తగ్గి, అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుంది.నగర పరిధిలోని ప్రభుత్వ భూములు, ఎఫ్టీఎల్ పరిధులు , బఫర్ జోన్ల ఆక్రమణలను అడ్డుకోవడంలో ఈ చట్టం కీలక పాత్ర పోషిస్తుంది. నోటీసులు ఇచ్చే ప్రక్రియను డిజిటలైజ్ చేయడం ద్వారా పారదర్శకతను పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. అంతేకాకుండా, నిబంధనలు ఉల్లంఘించే భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేసేలా కఠిన నిబంధనలను ఇందులో పొందుపరిచారు. ఇది క్షేత్రస్థాయిలో అవినీతిని అరికట్టడానికి దోహదపడుతుందని నిపుణులు భావిస్తున్నారు.కోర్ చట్టం కేవలం అక్రమ కట్టడాల కూల్చివేతకే పరిమితం కాకుండా, భవిష్యత్తులో హైదరాబాద్ను ఒక ప్రణాళికాబద్ధమైన ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు పునాదిగా నిలవనుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నాటి పాత చట్టాల వల్ల ఎదురవుతున్న న్యాయపరమైన చిక్కులను అధిగమిస్తూ, నూతన తెలంగాణ అవసరాలకు అనుగుణంగా ఈ చట్టాన్ని రూపొందిస్తున్నారు. అసెంబ్లీలో దీనికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టి, అధికారికంగా అమలులోకి తీసుకురావాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది.

### దేశవ్యాప్తంగా గ్యాస్ కొరత ఆందోళనకరం: కేంద్ర ప్రభుత్వం

ఎల్పీజీ సంక్షోభంపై కేంద్రం కీలక ప్రకటన చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న గ్యాస్ కొరతపై ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. బ్లాక్ మార్కెటింగ్ అరికట్టేందుకు కఠిన చర్యలు చేపట్టిందని, ఒక్కరోజే 6 వేల చోట్ల దాడులు నిర్వహించారు. తెలంగాణ కూడా 1000 ప్రాంతాల్లో గ్యాస్ ఏజెన్సీల్లో సోదాలు జరిగాయని తెలిపింది. ప్రత్యామ్నాయంగా ఖౌఉ కనెక్షన్లు వినియోగించాలని సూచిస్తూ, అవసరమైతే బొగ్గు, కిరోసిన్ పొయ్యిలు ఉపయోగించాలని తెలిపింది. రాష్ట్రాలు బొగ్గు నిల్వలు పెంచాలని ఆదేశించింది.

# నగరాభివృద్ధికి ప్రత్యేక దృష్టి

## నగరపాలక ప్రత్యేక అధికారిణి, జిల్లా కలెక్టర్ ఏ.సిరి



కర్నూలు, మార్చి 20 (శ్రీచక్ర): కర్నూలు నగరాభివృద్ధిని సమగ్రంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని జిల్లా కలెక్టర్ ఏ.సిరి తెలిపారు. శుక్రవారం వెంకటరమణ కాలనీలోని నగరపాలక సంస్థ కార్యాలయంలోని ఆమె తన ఛాంబర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ పి.విశ్వనాథ్ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నగర పరిపాలనలో సమర్థవంతమైన పర్యవేక్షణ కోసం తన కార్యాలయంలో కర్నూలు నగరపాలక సంస్థ పూర్తి మ్యాప్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. పన్ను వసూళ్ల పురోగతిని వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎల్ఆర్‌యస్, బిపియస్ పథకాల అమలు స్థితిపై ఆరా తీశారు. అభివృద్ధి పనులను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయాలని, వేసవిలో తాగునీటి సరఫరాపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, మేనేజర్ యన్.చిన్నరాముడు, ఎస్ఈ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# దానధర్మాలే నిజమైన ప్రార్థనలు - రిటైర్డ్ డియస్పీ మహబూబ్ బాషా




కర్నూలు, మార్చి 20 (శ్రీచక్ర): ప్రతి వ్యక్తీ తన సంపాదనలో కొంత భాగం పేదలకు ఇవ్వడంలోనే దైవత్వం ఉంటుందని ఆయత్ ఫౌండేషన్ అధ్యక్షుడు, రిటైర్డ్ డియస్పీ మహబూబ్ బాషా అన్నారు. దానధర్మాలే నిజమైన ప్రార్థనలని ఆయన చెప్పారు. శుక్రవారం రంజాన్ మాసం పురస్కరించుకుని ఆయత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు పండుగ సరుకులు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము ఇరవైయేళ్ళుగా ప్రతి ఏటా రంజాన్ తోఫా అందిస్తున్నామని చెప్పారు. సాటి మనిషి ఆకలి తీర్చేందుకు ప్రతి వ్యక్తీ పాటుపడాలనేదే అన్ని మతాల సారాంశమని మహబూబ్ బాషా చెప్పారు. ఈ సందర్భంగా స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయత్ ఫౌండేషన్ తరఫున అరవై కుటుంబాలకు రంజాన్ పండుగ సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వహీదాబేగం, కోశాధికారి కౌసర్ బాను, సభ్యులు వెంకటరాముడు, రామమోహన్ రెడ్డి, ప్రసాద్, వెంకటరమణ, నాగేశ్వరబాబు, జ్యోతిరాణి, డా.మంజులవాణి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి రథోత్సవ వేడుకలు,



ఎమ్మిగనూర్,మార్చి,20(శ్రీచక్ర): గోనెగండ్ల మండల పరిధిలోని బైలుప్పల గ్రామంలో నిర్వహించిన శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి రథోత్సవ జాతర మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయం మరియు శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల తదానంతరం రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ జాతర సందర్భంగా టీడీపీ నాయకులు రాఘవేంద్ర, చిన్న బసప్ప, సత్యన్న మరియు లింగన్న గారి నివాసానికి వెళ్లి పార్టీ కార్యకర్తలతో కలిసి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, పీఏసీఎస్ అధ్యక్షులు, గోనెగండ్ల మండల కమిటీ సభ్యులు, నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిర్దేశించిన లక్ష్యం కు రెట్టింపు లక్ష్యం చేరుకోవాలి

## 2026-27 ఆర్థిక సంవత్సరానికి జి.డి.డి.పి లక్ష్యాల సాధనకు సమగ్ర కార్యాచరణ:జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి





కర్నూలు, మార్చి 20 (శ్రీచక్ర): జిల్లాలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జి.డి.డి.పి (గ్రాస్ డిస్ట్రిక్ట్ డోమెస్టిక్ ప్రోడక్ట్ ) లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని, వాటి రెట్టింపు లక్ష్యసాధన కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జి.డి.డి.పి, కీలక పనితీరు సూచికలు ( కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ) తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి మాట్లాడుతూ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యమే కాకుండా ఆ లక్ష్యానికి రెట్టింపుగా లక్ష్యం నిర్దేశించుకుని సాధించాలని , రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఇచ్చిన మార్గదర్శకాల మేరకు జిల్లాలో ప్రతి మండము మరియు నియోజకవర్గానికి ప్రత్యేక అధికారులను నియమించి, వారు క్షేత్ర స్థాయిలో తప్పనిసరిగారు పర్యటించాలని తెలిపారు.వీరు తమ పరిధిలోని గ్రామాలు, మండలాల్లో పర్యటించి, ప్రభుత్వ పథకాల అమలు స్థితిని ప్రత్యక్షంగా పరిశీలించాలని సూచించారు. ప్రతి పర్యటన అనంతరం పూర్తి స్థాయి నివేదికను సమర్పించడం తప్పనిసరి అని పేర్కొంటూ, ఆ నివేదికల ఆధారంగా సమస్యలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా, ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు వంటి ప్రజా సేవా సంస్థలను అధికారులు స్వయంగా తనిఖీ చేసి, వాటి పనితీరు, సదుపాయాలపై సమగ్రంగా పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో తలసరి ఆదాయం పెంపు దిశగా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగాలలో ఉత్పాదకత పెంపు ద్వారా జి.డి.డి.పి వృద్ధిని సాధించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజల్లో సానుకూల అభిప్రాయం కలిగేలా విద్యా రంగంలో మెరుగైన ఫలితాలు సాధించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఎంపీడీవోలు పర్యవేక్షిస్తున్న పాఠశాలల్లో మౌలిక వసతులు, మధ్యాహ్న భోజన పథకం అమలు వంటి అంశాలపై సమగ్ర నివేదికలను జిల్లా విద్యాధికారి సమీక్షించి, లోపాలు ఉన్న చోట వెంటనే సరిదిద్దే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా, పాఠశాలల మౌలిక వసతులకు సంబంధించిన పెండింగ్ పనులను వేసవి సెలవుల సమయంలో పూర్తిచేయడానికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని పేర్కొన్నారు. జిల్లాలో అన్ని అభివృద్ధి సూచికల్లో పురోగతి సాధించేందుకు అధికారులు సమర్థవంతంగా, కట్టుదిట్టంగా పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ లక్ష్యాల సాధనలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.×ప్రతి ఇంటికి మౌలిక సదుపాయాల పరిశీలన ? సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించాలిజిల్లాలోని మండల స్పెషల్ అధికారులు మరియు నియోజకవర్గ స్పెషల్ అధికారులు ప్రతి ఇంటికి సంబంధించిన మౌలిక సదుపాయాలను సమగ్రంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. హౌస్ సైట్, గృహం, శానిటేషన్, తాగునీరు, గ్యాస్, సోలార్, విద్యుత్, డిజిటల్ కనెక్టివిటీ (ఇంటర్నెట్), అలాగే కమ్యూనిటీ మౌలిక వసతులు అయిన రహదారులు, డ్రైనేజ్ వంటి అంశాలపై ఇంటివారీగా పూర్తి వివరాలు సేకరించాలని సూచించారు. ఏ సదుపాయాలు ఎన్ని ఇళ్లకు ఉన్నాయో, ఎన్ని ఇళ్లకు లేవో ఖచ్చితమైన డేటా సిద్ధం చేసి, లేని వాటి కోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలో అమలవుతున్న పి-4 కార్యక్రమం ద్వారా బంగారు కుటుంబాలకు మార్గదర్శకులను అనుసంధానం చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా దయనీయ పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలను అభివృద్ధి దిశగా తీసుకెళ్లి పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రతి మండల, నియోజకవర్గ స్పెషల్ అధికారి తమ పరిధిలోని విజన్ యాక్షన్ ప్లాన్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రతి అంశంలో పురోగతి సాధించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు స్కిల్ డెవలప్మెంట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. జర్మనీ భాషను ఎక్కువమందికి నేర్పించి వారికి ఉపాధి కల్పించే చర్యలు తీసుకోవాలని, పరిశ్రమల ను పర్యటించి అక్కడ వారికి అవసరమైన నైపుణ్యం గల వారిని తయారు చేసుకొనడానికి మన దగ్గర స్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాలపై అవగాహన కల్పించడంతో పాటు, ఐటీఐ, డిప్లొమా, ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులను పరిశ్రమలతో అనుసంధానం చేయాలని సూచించారు. ఇతర రాష్ట్రాల నుండి రాష్ట్రంలో పనులు చేయటానికి వస్తూ ఉన్నారు ఆ నైపుణ్యాన్ని మన రాష్ట్రంలోనే అభివృద్ధి చేసుకునే చర్యలు తీసుకోవాలని , యువత అభివృద్ధి చెందడానికి బ్యాంకులు కల్పిస్తున్న రుణ సౌకర్యాలు మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని అధికారులకు ఆదేశించారు. వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని చెరువుల్లో పూడిక తొలగింపు, మైక్రో ఇరిగేషన్ ట్యాంకుల మరమ్మతులను, పంట కాలవలు పూడిక తొలగింపు మొదలగు పనులు వారం రోజుల్లో గుర్తించి వర్షాకాలానికి ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు.వ్యవసాయ రంగంలో డ్రోన్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు, ఎల్నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం నమోదయ్యే పరిస్థితుల్లో అనుకూల పంటలు, బహుళ పంటల సాగుపై అవగాహన పెంచాలని సూచించారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్ లో 100 ఎకరాల స్థలం ఏర్పాటు, ఓర్వకల్లు ఎయిర్‌పోర్ట్‌లో ఏవియేషన్ మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం అవసరమైన 38 ఎకరాల భూమి సమీకరణ మరియు హెలిపోర్టు కు స్థలం ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.మున్సిపల్ పరిధిలో ఫిష్, చికెన్, మటన్ వంటి నాన్-వెజ్ వ్యర్థాల నిర్వహణపై ఏప్రిల్ మొదటి నాటికి సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని తెలిపారు. అలాగే పార్కుల అభివృద్ధి, చెత్త నిర్వహణ, ప్లాంటేషన్, తాగునీరు, శానిటేషన్, స్ట్రీట్ లైట్స్, రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థల శుభ్రత, పాత భవనాల వ్యర్థాలు కొత్త భవనాల వ్యర్థాలు తీసివేయు చర్యలు, పన్ను వసూలు మరియు అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఇంటింటి చెత్త సేకరణను సమర్థవంతంగా నిర్వహిస్తూ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు. మొక్కలు నాటిన తర్వాత వాటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పెండింగ్ బిల్లులను త్వరితగతిన క్లియర్ చేసి, మున్సిపాలిటీల పనితీరును మెరుగుపరచి ప్రభుత్వ అవార్డులు సాధించేలా కృషి చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. పీఎం కూసుమ్, పీఎం సూర్య ఘర్ ఇన్స్టలేషన్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కొన్ని ప్రభుత్వ శాఖలలో చేరుకోలేని లక్ష్యాలను, ఈ ప్రాంతంకు సంబంధం లేని లక్ష్యాలను ఇవ్వడం జరిగిందని వాటిని తగ్గించుకోవడానికి ఫైల్ రూపంలో అందజేసినట్లయితే పై అధికారులకు పంపి తగ్గించే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలియజేశారు. జిల్లాలో అధికారులకు తమ లక్ష్యాలను చేరుకునే దిశలో ఉన్న సమస్యలను వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకుని రావలసిందిగా ఆదేశించారు. ఆసుపత్రుల్లో బయోమెడికల్ వ్యర్థాల సేకరణ మరియు విభజన 24 గంటలలో సక్రమంగా జరిగేలా ఏజెన్సీలు 100% పని చేయాలని కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజల్లో అవగాహన కల్పించి, వాట్సప్ గవర్ననెన్స్ సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకునేలా చూడాలన్నారు. ఈ సమావేశానికి సీఈవో జిల్లా పరిషత్ నాసర రెడ్డి , సిపిఓ భారతి,ఐ సి డి ఎస్ పిడి విజయ, డిసిహెచ్ఎస్ జఫ్రూళ్ళ, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి, డిఇఓ సుధాకర్, డి టి వో రామచంద్ర రావు, ఎస్ఈ ఆర్ డబ్ల్యు ఎస్ మనోహర్ ,అనిమల్ హస్బండ్రీ జెడి హేమంత్ కుమార్, టూరిజం అధికారి లక్ష్మీనారాయణ, డి ఎం సి విల్ సప్లై వెంకట రాముడు, డిటిసి శాంతకుమారి, జె డి అగ్రికల్చర్ వరలక్ష్మి, డిపిఓ భాస్కర్, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ సురేష్ , ట్రాన్సకో ఎస్ఈ ప్రదీప్ కుమార్,అడిషనల్ మున్సిపల్ కమిషనర్ కృష్ణ మొదలగు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రంజాన్ కానుకగా 45 కోట్లను విడుదల చేసిన కూటమి సర్కార్ పై హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే బీవీ.,





ఎమ్మిగనూరు,మార్చి, 20 (శ్రీ చక్ర): రంజాన్ పండుగ సందర్భంగా ఇమామ్‌లు, మౌజన్‌ల గౌరవ వేతనాల కోసం ప్రభుత్వం రూ. 45 కోట్లను విడుదల చేయడంతో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ముస్లింలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.నిన్న ఇఫ్తార్ విందులో హామీ ఇచ్చిన కొన్ని గంటల్లోనే నిధులు విడుదల చేయడం చంద్రబాబు నిబద్ధతకు నిదర్శనమని ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి కొనియాడారు. గత ఆరు నెలల బకాయిలను రంజాన్ కానుకగా ఒకేసారి క్లియర్ చేస్తూ 10,000 మంది లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేశారని తెలిపారు. 5,000 మంది ఇమామ్‌లకు రూ.30 కోట్లు, 5,000 మంది మౌజన్‌లకు రూ.15 కోట్లు చెల్లించి పండుగ వేళ వారి కుటుంబాల్లో ఆనందాన్ని నింపారన్నారు. ముస్లిం సోదరుల ఆరాధ్య దైవం అల్లా ఆశీస్సులతో అందరి జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని ఆకాంక్షిస్తూ కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, నందవరం మండల కమిటీ కన్వీనర్, ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్, మాజీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు, నాగలదిన్నె గ్రామ కమిటీ సభ్యులు మరియు నాగలదిన్నె మైనార్టీ పెద్దలు పాల్గొన్నారు.

# తాహాసిల్దార్ చేతుల మీదగా చలివేంద్రం ప్రారంభం

కోట : మార్చి 20 (శ్రీ చక్ర):కోట మండలంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కటారి.జయ జయ రావు ఆధ్వర్యంలో చలివేంద్రంను ప్రారంభించారు.ఎండలు ముదురుతున్న నేపథ్యంలో వేడి గాలుల ప్రభావం నుంచి జాగ్రత్తలు పాటించాలని తహసీల్దార్ కే.జయ జయ రావు పేర్కొన్నారు. శుక్రవారం కార్యాలయం ప్రాంగణంలో ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉంచేందుకు చలివేంద్రాన్ని తహసీల్దార్ ప్రారంభించారు.వేడి గాలుల తీవ్రతను సిబ్బందికి వివరించి, తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మల్లిఖార్జున్ రావు,ఆర్ ఐ ప్రసాద్, వి ఆర్ ఓ లు కృష్ణ,యాదవయ్య, వెంకటరమణయ్య,రెవెన్యూ సిబ్బంది ధనంజయ,తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పథకాల పేరుతో నకిలీ కాల్స్ వస్తే నమ్మి లింక్స్ క్లిక్ చేసి డబ్బులు పోగొట్టుకోవద్దు

## సైబర్ నేరాల పట్ల జాగ్రత్త... రైతులు అప్రమత్తంగా ఉండాలి



కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ కర్నూలు, మార్చి 20 (శ్రీచక్ర): అన్నదాత సుఖీభవ , పీఎం కిసాన్ నిధులు రైతుల ఖాతాలలో జమ అవుతున్న నేపథ్యంలో సైబర్ నేరగాళ్ల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలియని వ్యక్తులకు బ్యాంక్ వివరాలు, ఓటీపీ (ఓటీపీ) ఫోన్‌లో చెప్తే మోసపోతారన్నారు. ప్రభుత్వ పథకాల పేరుతో నకిలీ కాల్స్ నమ్మి, లింక్స్ క్లిక్ చేసి డబ్బులు పోగొట్టుకోవద్దని, అనుమానం వస్తే వెంటనే 1930కి కాల్ చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం సంయుక్తంగా "అన్నదాత సుఖీభవ", "పీఎం కిసాన్" పథకాల ద్వారా అర్హులైన రైతుల ఖాతాల్లోకి ఆర్థిక సాయాన్ని జమ చేస్తోంది. ఈ అవకాశాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు రైతులను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. సైబర్ నేరగాళ్ల మోసాల పద్ధతులు: నకిలీ కాల్స్: "అన్నదాత సుఖీభవ" పథకం నిధులు మీ ఖాతాలో జమ అయ్యాయి, కానీ కన్ఫర్మ్ చేయడానికి మీ ఏటీఎం కార్డు నంబర్, పిన్, లేదా ఓటీపీ (ఓటీపీ) చెప్పాలని ఫోన్ చేస్తారు. నకిలీ లింక్స్: వాట్సాప్ లేదా ఎస్ఎంఎస్ (సీఎంఎస్) ద్వారా వచ్చే లింక్‌లను క్లిక్ చేసి, మీ వ్యక్తిగత బ్యాంక్ వివరాలను నమోదు చేయమని అడుగుతారు.కెవైసి (ఐజఅ) పేరుతో మోసం: రైతు భరోసా/పీఎం కిసాన్ కేవైసీ పెండింగ్‌లో ఉందని నమ్మించి, ఫోన్‌లోనే ఆధార్ వివరాలు తీసుకుని డబ్బులు కాజేస్తారు.కర్నూలు ఎస్పీ సూచనలు ప్రజలు లేదా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఓటీపీ (ఓటిపీ) షేర్ చేయొద్దు.బ్యాంక్ అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు ఎవరూ ఫోన్ చేసి ఓటీపీ, పిన్ నంబర్ అడగరు. అనుమానాస్పద లింక్స్..ఎటువంటి అపరిచిత లింక్‌లను క్లిక్ చేయవద్దు.వెరిఫై చేసుకోండి: నిధులు జమ అయ్యాయో లేదో తెలుసుకోవడానికి మీ బ్యాంక్ పాస్ బుక్ అప్‌డేట్ చేసుకోండి లేదా అధికారిక వెబ్‌సైట్ చూడండి. సహాయం కోసం: ఏదైనా అనుమానం ఉంటే దగ్గరలోని రైతు భరోసా కేంద్రం (ఆర్బీకే ) లేదా వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించండి. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే, వెంటనే 1930 టోల్-ఫ్రీ నంబర్‌కు కాల్ చేయండి లేదా http://www.cybercrime.gov.in/ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.

## షేక్.మస్తాన్ బాషా ను పరామర్శించిన ఎమ్మెల్యే సునీల్ కుమార్




కోట :మార్చి 20 (శ్రీ చక్ర): కోట మండలం గూడలి పంచాయతి చంద్రశేఖరపురం గ్రామానికి చెందిన ముస్లిం మైనారిటీ నాయకులు షేక్.మస్తాన్ బాషా ను గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా గురువారం చంద్రశేఖరపురంలో నివాసం ఉంటున్న షేక్.మస్తాన్ బాషా కు ఇటీవలన హాస్పిటల్ లో స్టంట్ ఆపరేషన్ చేసుకుని విశ్రాంతి తీసుకుంటుండగా ఎమ్మెల్యే పాశం. సునీల్ కుమార్ పరామర్శించి, ఆరోగ్యంపై పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ మండలాధ్యక్షులు పలగాటి. భాస్కర్ రెడ్డి,తిరుపతి మైనార్టీ నాయకులు షేక్ జలీల్ అహ్మద్,తీగల సురేష్ బాబు,ఎంపిటిసి సురేష్,తదితర టీడీపీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## జలీల్ అహ్మద్ సేవా దృక్పథం కలిగి ఉండడం సంతోషదాయకం.., గూడూరు ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ వెల్లడి..,



కోట : మార్చి 20 (శ్రీ చక్ర):ముస్లిం కమ్యూనిటీలో షేక్.జలీల్ అహ్మద్ లాంటి సేవా దృక్పథం కలిగిన వాడు ఉండడం సంతోషాదాయకమని గూడూరు ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం కోట మండలంలోని ఎస్ కే బి చికెన్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన రంజాన్ తోఫా కార్యక్రమానికి గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని తిరుపతి ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ ను షేక్.జలీల్ అహ్మద్ శాలువాతో సత్కరించారు. అనంతరం నిరుపేద ముస్లింలకు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ చేతుల మీదగా జకాత్ పంపిణీ కార్యక్రమంలో 600 మంది ముస్లింలకు రంజాన్ తోపాను అందజేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే పాశం. కుమార్ మాట్లాడుతూ ఎస్కో సంస్థ,గ్రీన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 18 సంవత్సరాల నుండి ముస్లింలకు రంజాన్ తోఫా అందించడం సంతోషదాయకం అన్నారు. జలీల్ అహ్మద్ పెద్ద కోటీశ్వరుడు,ధనవంతుడు కాదని సాధారణ కుటుంబానికి చెందినవాడు అయినప్పటికీ సేవా దృక్పథం కలిగి పలువురుకు సేవా కార్యక్రమాలు అందించడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవా దృక్పథం కలిగిన జలీల్ అహ్మద్ ను ఆయన తండ్రి జన్మించడం అభినంద నీయమన్నారు. అదేవిధంగా టిడిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,లోకేష్ లు ముస్లింలకు ఎల్లప్పుడూ అండగా ఉంటారని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం వాకాడు,కోట, చిట్టమూరు మండలాల్లో ఉండే ముస్లింలకే కాకుండా చిల్లకూరు, గూడూరు ప్రాంతాల్లో ఉండే నిరుపేద ముస్లింలకు కూడా రంజాన్ తోఫాను అందించాలని ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ జలీల్ అహ్మద్ కు విన్నవించారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో ముస్లిం కమ్యూనిటీలో ఇలాంటి సేవా దృక్పథం కలిగిన జలీల్ అహ్మద్ ఉండడం సంతోషదాయకం అన్నారు. కోట, వాకాడు,చిట్టమూరు మండలాల ముస్లింలకు ఎమ్మెల్యే రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షుడు పలగాటి. భాస్కర్ రెడ్డి,మాజీ మండలాధ్యక్షుడు మద్దాలి. సర్వోత్తమ రెడ్డి,నెల్లూరు మోహన్ రెడ్డి,కోకర్ల.మధు యాదవ్,మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి,వాకా. విజయభాస్కర్ రెడ్డి,పల్లె మల్లు. వెంకటకృష్ణారెడ్డి,బందెల రఘు రామయ్య,ఎంపీటీసీలు షేక్. షంషుద్దీన్,దారా.సురేష్,తిరుమల శెట్టి.కోటేశ్వరరావు,తీగల సురేష్ బాబు,తిరుమూరు.మురళి, పాదర్తి కోటారెడ్డి,సుహాసిని,కోట, వాకాడు,చిట్టమూరు మండలాల టిడిపి నాయకులు,కార్యకర్తలు, ముస్లింలు పాల్గొన్నారు.

## సీఎం నారా చంద్రబాబు నాయుడు ని కలిసిన ఎమ్మెల్యే ఆదిమూలం అభివృద్ధి కార్యక్రమాల కొరకు



వరదయ్యపాలెం మార్చ్ 20(శ్రీ చక్ర) ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శుక్రవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి తిరుమల పర్యటన నిమిత్తం సాయంత్రం తిరుపతిలోని అగ్రికల్చర్ యూనివర్సిటీ హెలిపాడ్ వద్దకు చేరుకున్నారు. అప్పటికే వేచి ఉన్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ముఖ్యమంత్రి కి నమస్కరించి మర్యాదపూర్వకంగా కలిశారు.

## నవోదయ పోటీ పరీక్షల్లో సత్తా చాటిన మోడరన్ విద్యార్థిని తశ్విత శ్రీయ .పలువురు ప్రశంసలు, అభినందనలు.



రామచంద్రపురం, మార్చి 20( శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణం ముచ్చిమిల్లిలో ఉన్న ఏబీసీ మోడరన్ ప్రైమరీ స్కూల్ విద్యార్థిని పిల్లా తశ్వితశ్రీయ ప్రతిష్టాత్మక నవోదయ పరీక్షల్లో సత్తా చాటింది. ఈ సందర్భంగా అకాడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి మాట్లాడుతూ తన్విత 81.25% సాధించి 275 ర్యాంకు సాధించిందన్నారు. తమ ప్రైమరీ స్కూల్లో అకాడమిక్ సబ్జెక్టుల బోధనలతో పాటు పోటీ పరీక్షలకు కూడా ప్రత్యేక శిక్షణ ఇచ్చేలా వార్షిక ప్రణాళిక రూపొందించామన్నారు. అనంతరం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు మాట్లాడుతూ ఏబీసీ మోడరన్ ప్రైమరీ స్కూల్ నందు ప్రాథమిక స్కూలు స్థాయి నుండే పోటీ పరీక్షలపై అవగాహన కలుగజేయటమే కాకుండా అత్యుత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దడం సంతోషదాయకంగా ఉందన్నారు. ఈ సందర్భంగా తన్వితను అధినేత జి. వి. రావు,అకాడమిక్ డైరెక్టర్లు ఎ. కృష్ణ,ఎ. రమాదేవి అభినందించారు. కార్యక్రమంలో వెంకటరమణ,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలు గాయత్రి కుటుంబానికి మంత్రి సుభాష్ రూ. 25 వేల ఆర్థిక సహాయం.త్వరగా కోలుకోవాలని మంత్రి ఆకాంక్ష సహాయం చేయడంలో ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా.



రామచంద్రపురం, మార్చి 20 (శ్రీచక్ర)వ్యక్తిగత కారణాల రీత్యా ఇటివల మనస్థాపానికి గురై ఆత్మహత్య యత్నానికి పాల్పడిన కొల్లు గాయత్రి కుటుంబానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ 25 వేల రూపాయలు చెక్కును గాయత్రి కుటుంబ సభ్యులకు అందజేశారు. నాడు సమస్యను తెలుసుకున్న మంత్రి సుభాష్ అప్పట్లో ఫోన్లో మాట్లాడి ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి వైద్యం విషయంలో అన్ని విధాలుగా సహాయం చేయడమే కాకుండా ఆయన తండ్రి వాసంశెట్టి సత్యాన్ని ఏరియా ఆసుపత్రికి పంపించి దగ్గరుండి వైద్యం చేయించిన సంగతి పాటలకు విధేయతమే ఈ తరుణంలో ఆ కుటుంబానికి మంత్రి సుభాష్ మానవతా దృక్పథంతో అండగా నిలిచి రూ. 25 వేల ఆర్థిక సహాయం అందించారు. వివరాల్లోకెళితే రామచంద్రపురం నియోజకవర్గం కె గంగవరం మండలానికి చెందిన కొల్లు గాయత్రి ఇటీవల వ్యక్తిగత కారణాలతో మానసికంగా అనారోగ్యానికి గురై ఆత్మహత్య యత్నానికి పాల్పడింది చికిత్స పొందుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో విషయాన్ని గంగవరం మండల కూటమి పార్టీ నాయకులు రవ్వా నాగభూషణం, కాటే సుబ్రహ్మణ్యం, తరపట్ల ఆనందరావు, మోర్త అబ్బులు, పీతల రాజు, గ్రామ పెద్దలు ద్వారా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి సుభాష్, గాయత్రి తల్లిదండ్రులు కొల్లు సత్యనారాయణ, వెంకటలక్ష్మి దంపతులకు రూ. 25,000 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గాయత్రి మెరుగైన వైద్యం పొందుతూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైన సహాయం అందించడంలో తాను , సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నలుగురు పిల్లలతో ఇబ్బందులు పడుతున్న తమ ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని సకాలంలో సహాయం అందించిన మంత్రి సుభాష్‌కు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంకు గాయత్రి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాయత్రిని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం పరామర్శించిన సంగతి తెలిసిందే.

## చదువులతోనే ఉజ్వల భవిష్యత్తు: మంత్రి సుభాష్!..

**విద్యార్థులతో కలిసి సహబంతి భోజనం చేసిన మంత్రి సుభాష్**

**పాఠశాలలో వసతులుపై మంత్రి సుభాష్ ఆరా**


**మధ్యాహ్న భోజనంపథకం పైనా విద్యార్థులను అడిగి తెలుసుకున్న మంత్రి సుభాష్**





రామచంద్రపురం, మార్చి 20 (శ్రీచక్ర)ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రామచంద్రపురం పట్టణంలోని చింతపల్లి సూరన్న నగర్ హైస్కూల్‌ను సందర్శించిన మంత్రి, అక్కడ అందిస్తున్న భోజనాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ విద్యార్థులతో కలిసి నేలపై కూర్చుని భోజనం చేసి, ఆహార నాణ్యతను తెలుసుకున్నారు. భోజనం ఎలా ఉంది? రుచిగా ఉందా? సరిపడినంతగా పెడుతున్నారా?" లేదా? అంటూ విద్యార్థులతో చర్చిస్తూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అంతేకాకుండా చదువుల పరిస్థితి, పరీక్షల సన్నాహకంపై కూడా ఆరా తీశారు. మంత్రి సుభాష్ ఆకస్మికంగా పాఠశాలకు రావడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు కొంతసేపు ఆశ్చర్యానికి గురయ్యారు. మంత్రి హైస్కూల్ సందర్శన, విద్యార్థులతో ముచ్చటించిన తీరుతో విద్యార్థుల్లో ఉత్సాహం నింపింది. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని మంత్రి సుభాష్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కథల పోటీలో గోదావరి కవికి ప్రథమ స్థానం!పలువురు ప్రశంసలు అభినందనలు.



రామచంద్రపురం, మార్చి 20( శ్రీచక్ర)జిల్లా స్థాయి ఉగాది కథల పోటీలో తాను రచించిన ఆత్మగౌరవం కథకు ప్రథమ స్థానం దక్కినట్లు రామచంద్రపురం పట్టణానికి చెందిన గోదావరి కవి డా.ర్యాలి శ్రీనివాసు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థాయిలో ఆలమూరు బాలమందిరం సాహితీ సంస్థ నిర్వహించిన ఉగాది కథల పోటీలో 18 కథలు ఎంపికైనట్లు సంస్థ అధ్యక్షులు కృష్ణశ్రీ ప్రకటించగా దానిలో శ్రీ నివాసు కథ ప్రథమ స్థానం దక్కించు కుందన్నారు. సమకాలీన సాధారణ అధ్యాపకులు ఎదుర్కొనే సమస్యల ఇతివృత్తం కథాంశంగా తీసుకుని కథ రచించానని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 22 న ఆలమూరులో జరిగే పురస్కార ప్రదాన సభలో నగదు బహుమతి, జ్ఞాపికతో సత్కారం పొందనున్నట్టు ఆయన తెలిపారు . ఈ మేరకు ఆహ్వానం అందిందని శ్రీనివాసు పేర్కొన్నారు. కథకు ప్రథమ స్థానం దక్కడం పట్ల సాహితీ గోదావరి సంస్థ సభ్యులు, జాస్తి విద్యా సంస్థల డైరెక్టర్ చిట్టూరి వెంకటేశ్వర రావు డా.ర్యాలి ఈ సందర్భంగా అభినందించారు. అలాగే ర్యాలి శ్రీ నివాసు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాస్థాయిలో కథల పోటీలో ప్రథమ స్థానం సొంతం చేసుకున్నందుకు పలువురు ప్రశంసలతో పాటు అభినందనలు తెలియజేశారు.

## అగ్ని బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు వస్త్రాలు పంపిణీ



తిప్పరాజుపాలెంలో తాహసిల్దార్ ఠాగూర్ చేతుల మీదుగా పంపిణీ.

కాజులూరు, మార్చి 20( శ్రీచక్ర)విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా తాటాకు ఇల్లు దగ్ధమై సర్వం కోల్పోయిన ఆకు కుటుంబానికి కాజులూరు తాహసిల్దార్ జి. ఠాగూర్ చేతుల మీదుగా వస్త్రాలు ,నిత్యవసర సరుకులు అందజేశారు. ఈమేరకు శుక్రవారం కాజులూరు మండలం, తిప్పి రాజుపాలెం గ్రామం శివారు దూడల గరువులో గుదే బాల కృష్ణ కు చెందిన తాటాకు పాక విద్యుత్ షాట్ సర్క్యూక్ వల్ల అగ్ని ప్రమాలనికి గురైంది . దీంతో రెడ్ క్రాస్ సంస్థ నుంచి అందజేసిన వస్త్రాలు నిత్యాసర సరకుల కిట్ కాజులూరు తాసిల్దార్ జి. ఠాగూర్ తిప్పరాజుపాలెం వెళ్ళి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈయన వెంట కాజులూరు రెవిన్యూ ఇన్స్పెక్టర్ వేగేశ్వరరావు ఉన్నారు.

## Xసి. వి. ఎస్. ఎల్. కుమారికి నారి శక్తి అవార్డు ప్రధానం

చెన్నై, మార్చి 20 (శ్రీచక్ర): ప్రముఖ సంఘ సంస్కర్త, సామాజిక సేవకురాలు సి. వి. ఎస్. ఎల్ లక్ష్మి కి నారి శక్తి అవార్డు ను సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ వైస్ చైర్మన్ డా. వై. ఆర్. ఆర్. ఆర్. మోహన్ రావు (రాజు)చేతుల మీదుగా ఈ అవార్డు ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ తమిళనాడు ప్రభుత్వం నుండి వారి సహకారంతో ఇప్పటి వరకు గత 10 సంవత్సరాలనుండి ఎన్నో అవార్డులు అందుకోవడం జరిగిందన్నారు. తాను ఇప్పటివరకు ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేసి ఎంతోమంది నిరాశ్రాయులకు, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సేవలు అందించానని తెలిపారు. తన సేవలను గుర్తించి అటు తమిళనాడు ప్రభుత్వం మరొక వైపు సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ప్రతినిధులు ఉత్తమ అవార్డ్స్ ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి గొప్ప అవార్డులు రావడం వల్ల తనపై మరింత భారం పడిందన్నారు. తన సేవలు గుర్తించిన పెద్దలకు, మిత్రులకు సర్వదా కృతజ్ఞతలు అని ఆమె తెలిపారు.




## 25 మందికి రూ.12.74 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**అనారోగ్య బాధితులకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసా**

**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్.**

రామచంద్రపురం, మార్చి 20 (శ్రీచక్ర)రామచంద్రపురం నియోజకవర్గంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 25 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.12.74 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు రాష్ట్రంలో సుమారు 1,36,240 మందికి 1241 కోట్ల మేర ఆర్థిక, వైద్య సాయం సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించినట్లు తెలిపారు. పేద ప్రజల సంక్షేమం, ముఖ్యంగా ఆరోగ్య పరిరక్షణ విషయంలో సీఎం సహాయనిధి కష్టకాలంలో ఆదుకునే ఆపన్నహస్తమని పేర్కొన్నారు. అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ సహాయం గొప్ప భరోసానిచ్చే చర్యగా మంత్రి సుభాష్ అభివర్ణించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం సహాయనిధి అందేలా కృషి కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవల్లి శివ,కడియాల రాఘవన్,కంచుమర్తి బాబురావు, కొండేటి చక్రం, బొండా శ్రీను, కేసన నారాయణమూర్తి, కొప్పిశెట్టి లక్ష్మినారాయణ,దంగేటి గౌరీ శంకర్, వనుం వీరబ్రహ్మం, నారపురెడ్డి బలరాం, గున్నం వినోద్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# మురికి కాలువలను శుభ్రపరచగలరని ఎంపీడీవోకి వినతి పత్రం అందించిన ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి ప్రతినిధి డా. సాప పండరి



నిర్మల్, మార్చి 20 (శ్రీచక్ర): సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ కుమార్ ఆదేశల మేరకు తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం చైర్మన్ డాక్టర్ సాప పండరి శుక్రవారం నిర్మల్ జిల్లాలో మిషన్ భగీరథ ప్రకారం నీరు వృధాగా మురికి కాలువలలోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. దానికి ఎంపీడీవో గంగాసాగర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా సాప పండరి మాట్లాడుతూ కుబీర్ గ్రామంలోని పలు వీధులలో మురికి కాలువలు చెత్త చెదరంతో పాటు ప్లాస్టిక్ కవర్లతో,బాటిల్స్తో పేరుకుపోయి, మురికి నీరు ప్రవహించకుండ ఉండిపోవడంతో రాత్రింబగళ్లు దోమలతో గ్రామస్థులు తీవ్ర అవస్థలు,వ్యాధులు ఎదుర్కోవలసి వస్తుందని పేర్కొన్నారు. తక్షణమే మురికి కాలువలను శుభ్రపరచగలరని, అదే విధంగా మిషన్ భగీరథ నీరు గ్రామంలోని పలు వీధులలో వృధాగా మురికి కాలువలలో ప్రవహిస్తున్నాయని, వాటిపై సరైన చర్యలు తీసుకోవాలని కుబీర్ మండల ఎంపీడీవో గంగాసాగర్ రెడ్డికి సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం చైర్మన్ డాక్టర్ సాప పండరి వినతి పత్రం అందించారు. సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో తక్షణమే మురికి కాలువలను శుభ్రపరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు షేక్ ఫయాజ్,షేక్ వజిత్,ఇమ్రాన్ తదితరులు పాల్గోన్నారు.

# మహేష్ పై వేటుకు రంగం సిద్ధం..

విజయవాడ, మార్చి 20, (న్యూస్ పల్స్)తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా ఇంటికే అన్న పేరుంది. డ్రగ్స్ వివాదంలో చిక్కుకున్న పుట్టా మహేష్ యాదవ్ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వైఖరి చూస్తుంటే, ఆయన రాజకీయ భవిష్యత్తుపై క్లారిటీ వచ్చేసింది. “పార్టీని ఇబ్బందుల్లోకి నెట్టే వాళ్లను మోయాలా?” అంటూ బాబు వేసిన ప్రశ్న.. మహేష్పై వేటుకు రంగం సిద్ధమైందనేదానికి నిదర్శనంతిరుపతి జిల్లా నేతతో జరిగిన భేటీలో చంద్రబాబు ఆవేశం కట్టలు తెంచుకుంది. సాధారణంగా ఇలాంటి వ్యక్తిగత ఆరోపణలు వచ్చినప్పుడు ఆచి తూచి స్పందించే బాబు, ఈసారి మాత్రం ఏకంగా “పార్టీకి వెళ్లాల్సిన అవసరం ఏమొచ్చింది? డ్రగ్స్ తీసుకోవడం ఏంటి?” అని నిలదీశారు. పుట్టా మహేష్ వ్యవహారం కేవలం ఒక వ్యక్తి పొరపాటు కాదని, అది ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించే అంశమని అధిష్టానం భావిస్తోంది.పుట్టా సుధాకర్ యాదవ్ వంటి విధేయుడైన నేతకు తనయుడిగా, యనమల రామకృష్ణుడు వంటి దిగ్గజానికి అల్లుడిగా మహేష్కు పార్టీలో రెడ్ కార్పెట్ పరిచారు. కానీ, ఆ గౌరవాన్ని కాపాడుకోవడంలో ఆయన విఫలమయ్యారు. కుటుంబ నేపథ్యం చూసి అవకాశం ఇచ్చాం, కానీ దాన్ని దుర్వినియోగం చేశారన్న బాబు మాటలు.. వారసత్వ రాజకీయం ఇకపై షీల్డ్లా పనిచేయదని స్పష్టం చేస్తున్నాయి. గతంలో కూడా తప్పు చేసిన వారిని ఉపేక్షించలేదని గుర్తు చేస్తూ, ఇప్పుడు కూడా అదే కఠిన ఫార్ములాను అమలు చేసేందుకు బాబు మొగ్గు చూపుతున్నారు.రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ కల్చర్పై యుద్ధం ప్రకటిస్తున్న తరుణంలో, సొంత పార్టీ నేతే ఆ ఆరోపణల్లో ఉండటం బాబుకు రాజకీయంగా ఇబ్బందికరంగా మారింది. అందుకే, ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వకుండా ముందే సర్జరీ చేసేయాలని అధిష్టానం భావిస్తోంది. పార్టీ నుంచి సస్పెండ్ చేయడం లేదా షోకాజ్ నోటీసులతో మొదలుపెట్టి, శాశ్వతంగా పక్కన పెట్టేలా స్కెచ్ సిద్ధమైందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.పుట్టా మహేష్ పై తీసుకోబోయే చర్య కేవలం ఆయనకు మాత్రమే పరిమితం కాదు. పార్టీ ముసుగులో విచ్చలవిడిగా ప్రవర్తించే మిగిలిన యువ నేతలకు ఇదొక హెచ్చరిక. పార్టీ క్రమశిక్షణ రేఖ దాటితే కుటుంబంతో సంబంధం లేకుండా బహిష్కరణ తప్పదని ఈ ఘటనతో బాబు నిరూపించబోతున్నారని సమాచారం.మొత్తానికి పుట్టా మహేష్ వ్యవహారం టీడీపీలో ఒక పెద్ద కుదుపుకు దారితీసింది. ఇప్పటికే అధిష్టానం ఒక నిర్ణయానికి వచ్చేసిందని, అధికారికంగా వేటు వేయడమే తరువాయి అని తెలుస్తోంది. తండ్రి సుధాకర్ యాదవ్ వారసత్వాన్ని నిలబెట్టాల్సింది పోయి, డ్రగ్స్ వివాదంతో రాజకీయ సమాధిని తవ్వుకున్నారన్న విమర్శలు సొంత నియోజకవర్గంలోనే వినబడుతున్నాయి.

# గోదావరి జిల్లాల్లో క్రూడ్ ఆయిల్ సర్వే

కాకినాడ, మార్చి 20 ఏపీలో క్రూడాయిల్ నిక్షేపాలు ఉన్నట్లు అంచనాలు ఉన్నాయి. అందుకే మిషన్ అన్వేషణ్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఏపీలో వెతుకులాట ప్రారంభించింది. నాలుగు జిల్లాల్లో ఈ ఆయిల్ నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించింది. ప్రధానంగా సముద్ర తీర జిల్లాల్లో ఈ అన్వేషణ కొనసాగుతోంది. ప్రస్తుతం అనకాపల్లి జిల్లాలో ఈ డ్రిల్లింగ్ పనులు కొనసాగుతున్నాయి. పశ్చిమ ఆసియాలో యుద్ధం నేపథ్యంలో.. పెట్రోల్ తో పాటు గ్యాస్ విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్న సంగతి తెలిసిందే. ఎంతటి పెద్ద దేశమైనా గల్ఫ్ దేశాలపై ఆధారపడి రావాల్సి వస్తోంది. అందులో ఇండియా సైతం బాధిత దేశమే. దీని నుంచి గుణపాఠాలు నేర్చుకున్న కేంద్రం కీలక నిర్ణయానికి వచ్చింది.మనదేశంలో కూడా సహజ వాయు నిక్షేపాలు ఉన్నాయి. కానీ వాటిని వెలికి తీయలేకపోతున్నాం. ఇప్పుడు యుద్ధం తో పాటు ప్రపంచ దేశాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా మన నిక్షేపాలు.. మనమే వినియోగించుకునేలా ఫోకస్ పెట్టింది కేంద్రం. మిషన్ అన్వేషణ్ పేరుతో క్రూడాయిల్ నిక్షేపాల వేట ప్రారంభించింది. ఏపీలో కూడా ఈ అన్వేషణ కొనసాగుతోంది. ప్రస్తుతం విజయనగరం జిల్లా భోగాపురం నుంచి కాకినాడ జిల్లా పెద్దాపురం వరకు బంగాళాఖాతం తీర ప్రాంతంలో ఈ అన్వేషణ కొనసాగిస్తున్నారు. ఓఎన్జిసి తోపాటు ఆల్ఫా జియో సంస్థ సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపడుతున్నాయి. శాటిలైట్ ద్వారా సర్వే చేయాల్సిన ప్రాంతాలను గుర్తించారు.ప్రస్తుతం అనకాపల్లి జిల్లాలోని తీర ప్రాంతాల్లో ఈ సర్వే కొనసాగుతోంది. నక్కపల్లి, పాయకరావుపేట, ఎస్ రాయవరం, రాంబిల్లి, మునగపాక మండలాల్లోని పంట భూముల్లో 60 అడుగుల లోతుల్లో డ్రిల్లింగ్ చేస్తున్నారు. మట్టి నమూనాలను సేకరిస్తున్నారు.

# రంజాన్ ఆనందం పంచిన “సత్యం వాసంశెట్టి ఫౌండేషన్” 50 మందికి రంజాన్ తోఫా, చీరలు పంపిణీప్రేమ, సహనం, దయకు ప్రతీక రంజాన్ సత్యం వాసంశెట్టి పౌండేషన్ చైర్మన్





రామచంద్రపురం, మార్చి 20 (శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణంలోని పెద్ద మసీదులో సత్యం వాసంశెట్టి పౌండేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు, రంజాన్ తోఫా కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 మంది ముస్లిం సోదరులకు మహిళలకు చీరలు, పురుషులకు బట్టలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీ నాయకులు పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రంజాన్ పర్వదినం ప్రేమ, సహనం, దయాగుణం, మానవత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. అందరినీ ప్రేమించాలి అనే అల్లా బోధనలు ప్రతి ఒక్కరూ అనుసరించాల్సినవని చెప్పారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు ఈ పర్వదినం ప్రేరణనిస్తుందని అన్నారు. అనంతరం నేతలు ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ముస్లిం సమాజానికి ఎల్లప్పుడూ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని వాసంశెట్టి సత్యం భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, ఎండి నవాబ్ , భాష, అల్లావుద్దీన్, షేక్ కరిముల్లా, అలీషా కూటమి పార్టీ నాయకులు మేడిశెట్టి సూర్యనారాయణ, గడి గోవిందు, లంక శ్రీను, నారపురెడ్డి బలరాం, కంచుమర్తి బాబురావు, దంగేటి గౌరీ శంకర్, కవల నానాజీ, సంపత్, రాజేశ్వరి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంజాన్ తోఫా కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం, ఏ ఎం సి చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ లను ఘనంగా ఆహ్వానించి సత్కరించారు.

# ఏప్రిల్ 2తో ముగియనున్న సర్పంచ్ ల పదవీల కాలం

విజయవాడ, మార్చి 20 (న్యూస్ పల్స్)రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ల పదవీకాలం ఏప్రిల్ 2తో ముగియనున్నది. ఈ నేపథ్యంలో గ్రామ పాలనపై ఆసక్తికర పరిస్థితులు నెలకొంటున్నాయి. గ్రామ పంచాయతీల నిర్వహణ ఎలా ఉండబోతుందన్న దానిపై స్పష్టత కోసం ప్రజలు, స్థానిక నాయకులు ఎదురు చూస్తున్నారు. 2019లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది సర్పంచ్లు ఎన్నికయ్యారు. అభివృద్ధి కార్యక్రమాల అమలు, మౌలిక వసతుల కల్పన, కేంద్ర?రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడం వంటి బాధ్యతలను ఈ ఐదేళ్లలో నిర్వర్తించారు. రహదారులు, తాగునీటి పథకాలు, పారిశుధ్య కార్యక్రమాలు, వీధి దీపాల ఏర్పాటు, చెత్త నిర్వహణ వంటి అంశాల్లో కొంతమేర అభివృద్ధి కనిపించినప్పటికీ, నిధుల కొరత, అధికార పరిమితులు, వివిధ శాఖల మధ్య సమన్వయం లోపం వంటి సమస్యలు కూడా ఎదురయ్యాయని పలువురు సర్పంచ్లు చెబుతున్నారు.పదవీకాలం ముగిసే సమయానికి గ్రామాల్లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు మధ్యలోనే నిలిచిపోయే అవకాశం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే ప్రారంభమైన పనులను పూర్తి చేయడంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అధికారులు భావిస్తున్నారు. కొత్త ఎన్నికలు జరిగే వరకు పెద్దస్థాయి అభివృద్ధి పనులు ప్రారంభం కాకపోవచ్చని తెలుస్తోంది.సర్పంచ్ల పదవీకాలం ముగిసిన తర్వాత పంచాయతీల పరిపాలన కొనసాగించడానికి ప్రభుత్వం తాత్కాలిక ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. సాధారణంగా ఇటువంటి పరిస్థితుల్లో పంచాయతీ కార్యదర్శులు లేదా మండల స్థాయి అధికారులకు ప్రత్యేక అధికారాలు ఇచ్చి పరిపాలన కొనసాగించే విధానం అమలులో ఉంటుంది. ఈసారి కూడా అలాంటి నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి.సర్పంచ్ల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో గ్రామాల్లో రాజకీయ వాతావరణం మళ్లీ వేడెక్కుతోంది. కొత్త ఎన్నికలపై స్థానికంగా చర్చలు మొదలయ్యాయి. పలు గ్రామాల్లో ఇప్పటికే కొత్త అభ్యర్థుల పేర్లు వినిపిస్తున్నాయి. యువత, మహిళలు కూడా ఈసారి పోటీకి ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. గ్రామాల్లో స్థానిక రాజకీయ సమీకరణాలు, సామాజిక వర్గాల ప్రాధాన్యత, పార్టీ అనుబంధాలు వంటి అంశాలు కూడా రాబోయే ఎన్నికల్లో కీలకంగా మారే అవకాశం ఉంది.తమ పదవీకాలంలో గ్రామాభివృద్ధికి కృషి చేశామని చాలా మంది సర్పంచ్లు చెబుతున్నారు. అయితే నిధుల కొరత వల్ల అనుకున్నంత అభివృద్ధి చేయలేకపోయామని కొందరు పేర్కొంటున్నారు. కేంద్రం నుంచి వచ్చే పంచాయతీ నిధులు, రాష్ట్ర ప్రభుత్వ నిధులు సమయానికి అందకపోవడం కూడా సమస్యగా మారిందని అంటున్నారు. .సర్పంచ్ల పదవీకాలం ముగియడంతో గ్రామాల్లో కొత్త రాజకీయ సమీకరణాలు ఏర్పడే అవకాశముంది. పలు గ్రామాల్లో యువ నాయకులు, సామాజిక కార్యకర్తలు స్థానిక పాలనలోకి రావాలని ఆసక్తి చూపుతున్నారు. అదే సమయంలో ఇప్పటికే ఉన్న నాయకులు మళ్లీ ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలు గ్రామాభివృద్ధికి కొత్త దిశ చూపాలని ప్రజలు ఆశిస్తున్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపరచడం, పారదర్శక పాలన అందించడం, అభివృద్ధి పనులను వేగవంతం చేయడం వంటి అంశాల్లో కొత్త నాయకత్వం కీలక పాత్ర పోషించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఏప్రిల్ 2తో సర్పంచ్ల పదవీకాలం ముగియనుండగా, గ్రామ పంచాయతీ పరిపాలనపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయం కీలకంగా మారింది. కొత్త ఎన్నికల షెడ్యూల్పై స్పష్టత వచ్చిన తర్వాత గ్రామాల్లో రాజకీయ చైతన్యం మరింత పెరిగే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. గ్రామ స్థాయిలో ప్రజాస్వామ్య వ్యవస్థకు కీలకమైన పంచాయతీ రాజ్ వ్యవస్థలో ఈ మార్పులు రాబోయే రోజుల్లో గ్రామ రాజకీయాలపై ప్రభావం చూపనున్నాయి.

# కాంగ్రెస్ కు డూ ఆర్ డై

తిరువనంతపురం, మార్చి 20 (న్యూస్ పల్స్) కేరళ రాజకీయ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ ఒక అసాధారణ గండం ఎదుర్కొంటోంది. దశాబ్దాలుగా ప్రతి ఐదేళ్లకు ఒకసారి అధికారం మార్పిడి జరిగే సంప్రదాయానికి గత ఎన్నికల్లో తెరపడింది. ఎల్డీఎఫ్ వరుసగా రెండోసారి పీఠాన్ని దక్కించుకోవడంతో, కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ఉనికికే ప్రమాదం ఏర్పడింది. రాబోయే ఎన్నికలు కేరళ కాంగ్రెస్కు కేవలం అధికారం కోసం మాత్రమే కాదు, ఆ పార్టీ అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి జరుగుతున్న జీవన్మరణ పోరాటం.కేరళలో గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ను కోలుకోలేని దెబ్బ తీశాయి. సాధారణంగా అధికారం మారుతుందన్న ధీమాతో ఉన్న కాంగ్రెస్, క్షేత్రస్థాయిలో లెఫ్ట్ కూటమి వ్యూహాలను అంచనా వేయడంలో విఫలమైంది. పినరయి విజయన్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, ముఖ్యంగా విపత్తుల సమయంలో వారు చూపిన చొరవ ప్రజల్లోకి బలంగా వెళ్లాయి. కాంగ్రెస్ నేతల మధ్య అంతర్గత విభేదాలు, బలమైన నాయకత్వం లేకపోవడం ఆ పార్టీని ప్రతిపక్షానికే పరిమితం చేశాయి.రాహుల్ గాంధీ కేరళలోని వయనాడ్ నుంచి రెండు సార్లు ఎంపీగా గెలిచారు. ఇప్పుడు ప్రియాంకా గాంధీ ఎంపీగా ఉన్నారు. ఆమె కేరళ రాజకీయాల్లో చురుగ్గా జోక్యం చేసుకోవడం వల్ల ఈ ఎన్నికల ఫలితాలు నేరుగా గాంధీ కుటుంబంపై ప్రభావం చూపుతాయి. దక్షిణాదిలో కర్ణాటక, తెలంగాణ తర్వాత కాంగ్రెస్కు బలమైన పట్టున్న రాష్ట్రం కేరళ. ఇక్కడ కూడా వరుసగా మూడో సారి ఓడిపోతే, జాతీయ స్థాయిలో కాంగ్రెస్ నాయకత్వ సామర్థ్యంపై , గాంధీ వారసుల విన్నింగ్ కెపాసిటీ పై పెద్ద ఎత్తున ప్రశ్నలు తలెత్తుతాయి.కేరళలో ఇప్పటివరకు ప్రధాన పోటీ కాంగ్రెస్, లెఫ్ట్ కూటముల మధ్యే ఉన్నప్పటికీ, ఈసారి సీన్ మారుతోంది. కాంగ్రెస్ బలహీనపడితే ఆ ఖాళీని భర్తీ చేసేందుకు బీజేపీ సర్వశక్తులూ ఒడ్డుతోంది. ఇప్పటికే క్రైస్తవ సామాజిక వర్గాలను ఆకర్షించడానికి బీజేపీ చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. కాంగ్రెస్ ఓటు బ్యాంక్లో చీలిక వస్తే, అది బీజేపీకి వరంగా మారుతుంది. త్రిముఖ పోటీ ఏర్పడితే అది కాంగ్రెస్కు మరింత నష్టదాయకంఒకవేళ ఈసారి కూడా కాంగ్రెస్ అధికారాన్ని చేజిక్కించుకోలేకపోతే, కేరళలో ఆ పార్టీ బెంగాల్ లేదా త్రిపుర తరహాలో కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. కార్యకర్తల్లో నైతిక స్థైర్యం దెబ్బతినకుండా ఉండాలంటే విజయం తప్పనిసరి. అందుకే ఈసారి అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచారం వరకు హైకమాండ్ ప్రత్యేక దృష్టి సారించింది. లెఫ్ట్ కూటమిని ఎదుర్కోవడానికి మతపరమైన సమీకరణాలను, యువ ఓటర్లను ప్రసన్నం చేసుకోవడంపైనే కాంగ్రెస్ భవిష్యత్తు ఆధారపడి ఉంది. కేరళ ఎన్నికలు దేశ రాజకీయాల్లోనే అత్యంత కీలకంగా మారాయి. పినరయి విజయన్ హ్యాట్రిక్ కొడతారా? లేక కాంగ్రెస్ తన పాత వైభవాన్ని చాటుకుంటుందా? అన్నది ఇప్పుడు ఆసక్తికరం.ే ఇంకెప్పటికీ కాదు అనే పరిస్థితి. ఈ పోరులో గెలిస్తేనే రాహుల్ గాంధీ నాయకత్వానికి దేశవ్యాప్తంగా గుర్తింపు వస్తుంది, లేదంటే కేరళ గడ్డపై కాంగ్రెస్ జెండా మరింత పలచబడటం ఖాయం.

# దోర్నాల ఘాట్ రోడ్డులో ‘దెయ్యాల మలుపు’ వద్ద ప్రమాద నివారణ చర్యలు

## ఇన్వర్టెడ్ మిర్రర్ ఏర్పాటు

ఒంగోలు,శ్రీశైలం ఘాట్ రోడ్డులోని అత్యంత ప్రమాదకరమైన బ్లాక్స్పాట్ ‘దెయ్యాల మలుపు’ వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు దోర్నాల పోలీసులు పటిష్టమైన చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో వైపాలెం సి.ఐ గారు, దోర్నాల పోలీస్ స్టేషన్ సిబ్బంది కలిసి ప్రదేశాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మలుపు వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించేలా ఇన్వర్టెడ్ మిర్రర్ ఏర్పాటు చేశారు.ఈ మిర్రర్ ఏర్పాటు వల్ల డ్రైవర్లు ముందస్తుగా అప్రమత్తమై, ఎదురెదురు ఢీకొనే ప్రమాదాలను నివారించవచ్చని అధికారులు తెలిపారు. ప్రజల ప్రాణ రక్షణే పోలీసుల ప్రధాన కర్తవ్యమని, ఘాట్ రోడ్డులోని ఇతర ప్రమాదకర ప్రాంతాల్లో కూడా త్వరలో మరిన్ని భద్రతా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వాహనదారులు వేగ నియంత్రణ పాటిస్తూ, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా అనుసరించి, పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఇంద్రకీలాద్రిపై వైభవంగా వసంత నవరాత్రులు:

## కనకాంబరాలు, గులాబీలతో జగన్మాతకు ప్రత్యేక పుష్పార్చన

విజయవాడ, మార్చి 20, ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో శ్రీ పరాభవ నామ సంవత్సర వసంత నవరాత్రు ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజైన శుక్రవారం పూజా మండపంలో జగన్మాతకు విశేష పుష్పార్చన నిర్వహించారు.నేత్రపర్వంగా పుష్పార్చన:శాస్త్రోక్తంగా జరిగిన ఈ కార్యక్రమంలో అమ్మవారిని కనకాంబరములు మరియు గులాబీ పూలతో అత్యంత సుందరంగా అలంకరించి అర్చించారు. రంగురంగుల పుష్పాల సుగంధాల మధ్య జరిగిన ఈ పుష్పార్చన సేవను భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకుని తన్మయత్వం చెందారు.ఈ విశేష పూజా కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, ఎయా దంపతులు అమ్మవారికి పుష్పాలను సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు.పాలనాపరమైన బాధ్యతలు:ఇదే రోజున డా. జి. లక్ష్మీశ విజయవాడ నగర పాలక సంస్థ (ఎఓఅ) ప్రత్యేక అధికారిగా కూడా బాధ్యతలు స్వీకరించారు. ఒక పక్క నూతన బాధ్యతలు చేపట్టడం, మరోపక్క అమ్మవారి సేవలో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తృ మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భూ వివాదంలో మహిళపై దాడి

చంద్రగిరి,చంద్రగిరి (మం) కొటాల గ్రామంలో భూ వివాదం ఘర్షణకు దారి తీసింది. విశ్వేశ్వరి అనే మహిళపై నాగరాజ నాయుడు దాడి చేసాడు. సర్వే నెంబర్ 445/1లోని 38 సెంట్ల స్థలంపై గొడవ చెలరేగింది. కోర్టు ఇంజెక్షన్ ఆర్డర్ ఉన్నా బేఖాతరు చేస్తూ నాగరాజ నాయుడు దౌర్జన్యం చేస్తున్నాడని బాధితురాలు ఆరోపించింది. పోలీసుల సమక్షంలోనే బాధితురాలిని నాగరాజు నాయుడు విచక్షణా రహితంగా చితక్కొట్టాడు. తన భూమిని కబ్జా చేస్తున్నాడని బాధితురాలు విశ్వేశ్వరి ఆవేదన వ్యక్తం చేసింది. పలుమార్లు ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపించింది.

# ఎల్లంపల్లిలో ఏనుగుల హల్ చల్

తిరుపతి,చంద్రగిరి మండలం ఎల్లంపల్లెలో ఏనుగుల మంద కలకలం రేపుతోంది. గత వారం రోజులుగా గ్రామంలోనే గజరాజులు తిష్ట వేసాయి. రాత్రి వేళల్లో పంట పొలాలపై విరుచుకుపడుతున్నారు. ఏనుగుల దాడిలో పంటలు దెబ్బతిన్నాయి. ఏనుగుల నుంచి తప్పించుకునే క్రమంలో పశువుల కాపరి ముత్తు రామయ్యకు గాయాలు అయ్యాయి. గజరాజుల సంచారంతో ఎల్లంపల్లె గ్రామస్తులు భయాందోళనలో వున్నారు. ఏనుగులను అడవిలోకి మళ్లించేందుకు ఫారెస్ట్ అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారుల హెచ్చరించారు.

# కొబ్బరి నీళ్లు.. చెరకు రసం – వేసవిలో ఈ రెండింటిలో ఏది మంచిది..!?



వేసవి తీవ్రత క్రమేణా పెరుగుతోంది. ఎండ వేడి పెరిగే కొద్దీ శరీరం డీహైడ్రేషన్ కు గురవుతుంది. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచేందుకు సహజ పానీయాలు తాగడం చాలా ముఖ్యం. ముఖ్యంగా కొబ్బరి నీళ్లు, చెరకు రసం వేసవిలో ఎక్కువగా తీసుకునే పానీయాలు. దీంతో.. ఆరోగ్య పరంగా ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలి. ఇందు కోసం కొబ్బరి నీళ్లు.. చెరకు రసం వంటివి ఎక్కువగా తీసుకుంటూ ఉంటాం. ఈ రెండూ ఆరోగ్యానికి మంచివే అయినా, వాటి ప్రయోజనాలు కొంచెం భిన్నంగా ఉంటాయి. అయితే, అసలు ఈ రెండు పానీయాల్లో వేసవి సమయంలో ఆరోగ్య పరంగా ఏది ఎక్కువ ఆరోగ్య పరంగా ప్రయోజనాలు అందిస్తుందనే సందేహం చాలా మందిలో ఉంది. దీనికి నిపుణులు స్పష్టత ఇస్తున్నారు. వేసవిలో శరీరం త్వరగా నీరు కోల్పోతుంది. అందుకే శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచేందుకు సహజ పానీయాలు తాగడం చాలా ముఖ్యం. ముఖ్యంగా కొబ్బరి నీళ్లు, చెరకు రసం వేసవిలో ఎక్కువగా తీసుకునే పానీయాలు. కొబ్బరి నీళ్ళు ప్రపంచంలోనే అత్యంత స్వచ్ఛమైన, అత్యంత సహజమైన పానీయం. దీని అతి ముఖ్యమైన లక్షణం ఏమిటంటే ఇందులో ఎలక్ట్రోలైట్లు పుష్కలంగా ఉంటాయి. ఇంకా, ఇందులో పొటాషియం, మెగ్నీషియం, సోడియం వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన శరీరాన్ని కాపాడుతాయి. కొబ్బరి నీళ్ల సహజ ఎలక్ట్రోలైట్ డ్రింక్‌గా పరిగణిస్తారు. రక్తపోటు నియంత్రణలో సహాయపడుతుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అదే విధంగా చెరకు రసం సహజ శక్తిని ఇచ్చే పానీయం. ఇందులో గ్లూకోజ్, ఫ్రక్టోజ్ వంటి సహజ చక్కెరలు ఉంటాయి. ఇవి శరీరానికి వెంటనే శక్తిని అందిస్తాయి. చెరకు రసం తాగడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. అలసట తగ్గుతుంది. కొన్ని ఖనిజాలు, విటమిన్లు లభిస్తాయి. అయితే చెరకు రసంలో చక్కెర ఎక్కువగా ఉంటుంది. అందువల్ల మధుమేహం ఉన్నవారు జాగ్రత్తగా తీసుకోవాలి.వేసవిలో జాగ్రత్తలు అవసరం చెరకు రసం తీసుకోవడం చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. వేసవిలో చెరకు రసంలో ఐస్ క్యూబ్స్ కలిపి తాగడం ఒక ప్రత్యేకమైన ఆనందం. చెరకు రసంలో సహజ చక్కెరలు ఉంటాయి. ఇవి తక్షణ శక్తిని అందించడంలో సహాయపడతాయి. ఆయుర్వేదంలో, కామెర్లు వంటి వ్యాధులకు చెరకు రసం చాలా ప్రయోజనకరం. ఇందులో ఎముకలు, రక్తానికి మేలు చేసే కాల్షియం, ఇనుము వంటి ముఖ్యమైన అంశాలు కూడా ఉన్నాయి. కాగా, ఈ రెండు తీసుకునే సమయంలో శరీరంలో అప్పటికే ఉన్న సమస్యలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని. శరీరం లో హైడ్రేషన్, ఆరోగ్యం, తేలికైన జీర్ణక్రియ కోసం చూస్తే కొబ్బరి నీళ్ళు మేలు చేస్తాయి. ఇది తక్కువ చక్కెర, తక్కువ కేలరీలు కలిగి ఉంటుంది. వేసవిలో రోజూ హైడ్రేటెడ్‌గా ఉండటానికి కొబ్బరి నీళ్లు ఉత్తమమైన ఎంపిక. చెరకు రసం కూడా మంచిదే కానీ పరిమితంగా, పరిశుభ్రమైన చోట మాత్రమే తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.



# వేసవిలో మట్టి కుండ నీళ్లు ఇలా తాగితే, ఆ సమస్యలన్నీ పరార్..!!



వేసవిలో ఎండలు పెరుగుతున్నాయి. శరీరానికి నీటి అవసరం ఎక్కువగా ఉంటుంది. శరీరం ఎట్టి పరిస్థితుల్లోనూ డీహైడ్రేట్ కాకుండా కాపాడుకోవాలి. అయితే, చల్లదనం కోసం ఎక్కువ మంది ఫ్రిజ్ కు ప్రాధాన్యత ఇస్తారు. దీని వలన కొన్ని అనారోగ్య సమస్యలు తప్పవని చెబుతున్నారు. అయితే, మట్టి కుండలోని నీటిని వేసవిలో తీసుకోవటం ద్వారా ఎన్నో ఆరోగ్య పరమైన ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ నీళ్ల శరీరంలోని గ్లూకోజ్ స్థాయుల్ని అదుపులో ఉంచి వడదెబ్బ నుంచి మనల్ని కాపాడతాయి. మట్టి కుండలో నీటిని పోయడం వల్ల నీటి నాణ్యత మెరుగుపడుతుంది. కుండకు ఉన్న పోరస్ స్వభావం నీటి నుండి మలినాలను ఫిల్టర్ చేసి, నీటిని శుభ్రం చేయడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా హానికరమైన బ్యాక్టీరియాను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. చాలా మందికి బాగా చల్లటి పదార్థాలు తిన్నా, ఫ్రిజ్‌లో నిల్వ చేసిన నీళ్ల తాగినా జలుబు చేస్తుంది. అదే మట్టి కుండలో నిల్వ చేసిన నీటిని తాగితే వారికి జలుబు రాదు. మట్టి ఎన్నో ఖనిజ లవణాల మిశ్రమం. అందులో ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ ఎనర్జీ దాగుంటుంది. ఈ సద్గుణాలన్నీ ఆ నీటిలోకి చేరతాయి. ఆ నీటిని తాగడం వల్ల వేసవిలో మనం కోల్పోయిన శక్తిని తిరిగి పొందడంతో పాటు శరీరం డీహైడ్రేట్ కాకుండా జాగ్రత్తపడచ్చు. ఈ నీళ్ల శరీరంలోని గ్లూకోజ్ స్థాయుల్ని అదుపులో ఉంచి వడదెబ్బ నుంచి మనల్ని కాపాడతాయి. జీర్ణ వ్యవస్థ బలంగా మారి, వేసవిలో తరచూ వచ్చే అనారోగ్య సమస్యలు రాకుండా శరీరాన్ని రక్షిస్తుంది. చల్లటి నీటి కోసం ఫ్రిజ్, వాటర్ ప్యూరిఫైర్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువుల్లో నీటిని నిల్వ చేసుకుని తాగడం కంటే మట్టి కుండలో నీరు సహజంగా చల్లబడి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కుండ నీటితో ఆరోగ్య ప్రయోజనాలు మట్టి కుండలో నీరు తీసుకుంటే తిన్న ఆహారం త్వరగా జీర్ణం అవుతుంది. గ్యాస్, ఎసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు దూరం అవుతాయి. వడదెబ్బ సమస్య నుంచి రక్షణ పొందాలనుకుంటే మట్టి కుండలో నిల్వ చేసిన నీరు తాగడమే మంచిది. మట్టిలో ఉండే వివిధ రకరకాల విటమిన్స్, మినరల్స్ అందులో నిల్వ ఉచిన నీటికి చేరి శరీరానికి మేలు చేస్తాయి. కుండలో నిల్వ చేసిన నీరు తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఈ కాలంలో రోజూ కుండ నీటిని తాగితే.. పొట్ట సమస్యల నుండి కూడా ఉపశమనం పొందొచ్చు. వేసవిలో చెమట వల్ల చర్మం జిడ్డుగా తయారై చర్మ సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. కుండ నీళ్లు తాగితే ఆ సమస్యల నుండి దూరం కావచ్చు. మట్టి కుండ నీరు బయటి ఉష్ణోగ్రతకు అనుగుణంగా ఉంటుంది. కాబట్టి ఈ నీరు తాగితే శ్వాసకోశ సమస్యలు నివారించవచ్చు. ఈ నీటిని తాగడం వల్ల శరీరంలో ఎలక్ట్రోలైట్స్ స్థాయి పెరుగుతుంది. దీంతో.. వేసవిలో మట్టి కుండ నీటిని తాగేందుకు ప్రాధాన్యత ఇవ్వటం ద్వారా ఆరోగ్య వరమైన ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# అందరికీ బాగా నచ్చే "కొబ్బరి లౌజు" ఇంట్లోనే ఎలా చేసుకోవాలంటే..?




కొబ్బరి లౌజు (కొబ్బరి బర్ఫీ) అనేది మన ఇంటి వంటల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన సాంప్రదాయ స్వీట్. పండుగలు, శుభకార్యాలు, ఇంటి వేడుకల్లో సులభంగా తయారుచేసుకునే ఈ మిఠాయి రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యకరమైనదిగా కూడా పరిగణించబడుతుంది. తక్కువ పదార్థాలతో, తక్కువ సమయంలో తయారయ్యే ఈ స్వీట్ చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు అందరికీ నచ్చుతుంది. తాజా కొబ్బరి, బెల్లం, యాలకుల సువాసన కలిసిన ఈ లౌజు సహజమైన తీపిని ఇస్తుంది. చక్కెర బదులుగా బెల్లం వాడటం వల్ల ఇది మరింత ఆరోగ్యదాయకంగా మారుతుంది. ముఖ్యంగా ఇంట్లో తయారుచేసిన స్వీట్లు ఇష్టపడేవారికి ఇది బెస్ట్ ఆప్షన్. "కొబ్బరి లౌజు" ఈజీగా ఎలా చేసుకోవాలో ఫుల్ రెసిపీ మీకోసం ప్రత్యేకంగా..కావలసిన పదార్థాలు: తురిమిన తాజా కొబ్బరి – 2 కప్పులు తురిమిన బెల్లం – 1 నుండి 1.5 కప్పులు (తీపి రుచికి అనుగుణంగా) యాలకుల పొడి – 1/2 టీస్పూన్ నెయ్యి – 1–2 టీస్పూన్లు నీళ్లు – 1/4 కప్పు తయారీ విధానం: ముందుగా ఒక మందపాటి కడాయిలో కొద్దిగా నెయ్యి వేసి వేడి చేయాలి. అందులో తురిమిన కొబ్బరిని వేసి తక్కువ మంటపై 3–4 నిమిషాలు వేయించాలి. ఇలా చేయడం వల్ల కొబ్బరిలోని పచ్చి వాసన పోయి, మంచి సువాసన వస్తుంది. తర్వాత అదే పాన్‌లో బెల్లం, కొద్దిగా నీళ్లు వేసి బాగా కలపాలి. బెల్లం పూర్తిగా కరిగే వరకు మెల్లగా కలుపుతూ ఉండాలి. బెల్లం పాకంలా మారిన తర్వాత, కొబ్బరి మిశ్రమంతో కలిపి ఉడికించాలి. కొంతసేపటికి మిశ్రమం చిక్కబడి, పాన్ అంచులను వదిలి ముద్దలా మారుతుంది. ఇదే సరైన స్థితి. ఈ సమయంలో యాలకుల పొడి, కొద్దిగా నెయ్యి వేసి బాగా కలిపి స్టవ్ ఆఫ్ చేయాలి.తర్వాత నెయ్యి రాసిన ప్లేట్‌లో ఈ మిశ్రమాన్ని పోసి సమంగా పరిచి, కొద్దిసేపు చల్లారనివ్వాలి. పూర్తిగా గట్టిపడకముందే మీకు నచ్చిన ఆకారంలో ముక్కలుగా కోసుకోవచ్చు. లేదా చేతికి కొద్దిగా నెయ్యి రాసుకుని ఉండలుగా కూడా చేసుకోవచ్చు. చిట్కాలు: కాజూ, బాదం, పిస్తా ముక్కలు కలిపితే లౌజుకు రిచ్ టేస్ట్ వస్తుంది. కొద్దిగా కుంకుమపువ్వు (సాఫ్రాన్) కలిపితే మంచి రంగు, సువాసన వస్తాయి. కొబ్బరిని కొంచెం పొడిగా వేయిస్తే బర్ఫీ ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది. కొబ్బరి మీద ఉండే గోధుమరంగు పొర తీసేస్తే లౌజు తెల్లగా, అందంగా కనిపిస్తుంది. బెల్లం పాకం ఎక్కువగా ఉడికిస్తే మిశ్రమం గట్టిపడుతుంది, కాబట్టి సరైన దశలోనే స్టవ్ ఆఫ్ చేయాలి. మిశ్రమం చాలా సాఫ్ట్‌గా ఉంటే కొద్దిసేపు ఇంకాస్త ఉడికించాలి; చాలా గట్టిగా అయితే కొద్దిగా పాలు లేదా నీళ్లు చల్లి మళ్లీ కలపాలి. నిల్వ విధానం... ఈ కొబ్బరి లౌజును గాలి దిగనివ్వని డబ్బాలో పెట్టి 5–7 రోజుల వరకు నిల్వ ఉంచుకోవచ్చు. ఫ్రిజ్‌లో ఉంచితే ఇంకా ఎక్కువ రోజులు తాజాగా ఉంటుంది. మొత్తంగా చూస్తే, కొబ్బరి లౌజు అనేది సులభంగా చేసుకునే, ఆరోగ్యకరమైన, రుచికరమైన సాంప్రదాయ స్వీట్. ఒకసారి ఇంట్లో తయారు చేసి చూస్తే... మళ్లీ మళ్లీ చేయాలనిపించేలా ఉంటుంది

# ఓ నాలుగు పైనాపిల్ ముక్కలు తిన్నా, జ్యూస్ తీసుకున్నా చాలు..!!

ఖాళీ కడుపుతో పైనాపిల్ ముక్కలు తినడం లేదా జ్యూస్ తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇందులో అధిక మొత్తంలో డైజెస్టివ్ ఎంజైమ్‌లు, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా, బ్రోమెలైన్ అనే శక్తివంతమైన ఎంజైమ్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. వాపును తగ్గిస్తుంది, పోషకాల శోషణను పెంచుతుంది. ఉదయం పూట పైనాపిల్ తీసుకోవడం వల్ల శరీరం ఈ పోషకాలను సమర్థవంతంగా గ్రహిస్తుంది. తద్వారా గుండె ఆరోగ్యంతో పాటు అనేక లాభాలు కలుగుతాయి. పైనాపిల్ లోని బ్రోమెలైన్ ఎంజైమ్ ప్రోటీన్‌లను విచ్ఛిన్నం చేసి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఖాళీ కడుపుతో దీనిని తీసుకోవడం వల్ల బ్రోమెలైన్ మరింత సమర్థవంతంగా శరీరానికి అందుతుంది. దీంతో కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలను నివారించవచ్చు. ఇది ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థకు తోడ్పడుతుంది. ఉదయం పూట పైనాపిల్ తినడం వల్ల శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు మెరుగ్గా శరీరానికి అందుతాయి. ముఖ్యంగా రక్తహీనతతో బాధపడేవారికి ఇది చాలా ప్రయోజనకరం. తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ కంటెంట్ కారణంగా, బరువు తగ్గాలనుకునేవారికి పైనాపిల్ ఒక అద్భుతమైన ఆహారం. ఖాళీ కడుపుతో దీనిని తీసుకోవడం వల్ల ఫైబర్ కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది. పైనాపిల్‌లో సహజంగా శరీరాన్ని శుభ్రపరిచే గుణాలు ఉన్నాయి. ఇది కాలేయం, మూత్రపిండాలు, జీర్ణవ్యవస్థ నుండి విష పదార్థాలను బయటకు పంపడానికి సహాయపడుతుంది. అధిక నీటి శాతం శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది. ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారిస్తూ ప్రేగు కదలికలను క్రమబద్ధీకరిస్తుంది. ఇది శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది. విటమిన్ సీ పుష్కలంగా ఉండటం వల్ల పైనాపిల్ రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. ఉదయం దీనిని తీసుకోవడం వల్ల శరీరం వెంటనే యాంటీఆక్సిడెంట్ బూస్ట్‌ను పొందుతుంది. ఇది ఫ్రీ రాడికల్స్, వాపుల నుండి శరీరాన్ని రక్షిస్తుంది, తద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పైనాపిల్‌లోని బ్రోమెలైన్ బలమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటుంది. ఖాళీ కడుపుతో దీనిని తినడం వల్ల ఈ గుణాలు మరింత ప్రభావవంతంగా పనిచేస్తాయి. ఆర్థరైటిస్, కీళ్ల నొప్పులు లేదా కండరాల నొప్పి ఉన్నవారికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.పైనాపిల్‌లో ఉండే అధిక విటమిన్ సీ, యాంటీఆక్సిడెంట్లు కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. ఇది యవ్వనంగా, కాంతివంతంగా కనిపించే చర్మానికి అత్యవసరం. ఖాళీ కడుపుతో దీనిని తీసుకోవడం వల్ల ఈ పోషకాలు బాగా అందుతాయి. తద్వారా మొటిమలు, ముడతలు, మృతకణాలను తగ్గిస్తుంది, చర్మాన్ని మెరుగుపరుస్తుంది. పైనాపిల్‌లోని పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు రక్తపోటును నియంత్రిస్తాయి, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి, తద్వారా గుండె ఆరోగ్యానికి తోడ్పడతాయి. ఉదయం పూట పైనాపిల్ తీసుకోవడం వల్ల రోజంతా ఆరోగ్యకరమైన హృదయనాళ వ్యవస్థను నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇది గుండెను బలోపేతం చేస్తుంది.



# అరటి పండుతో ఎన్నో ప్రయోజనాలు, వీరు మాత్రం దూరంగా ఉండాల్సిందే..!!



అరటిపండ్లను ఆరోగ్యకరమైన, శక్తినిచ్చే పండుగా పరిగణిస్తారు. మనిషి ఆరోగ్యానికి సంబంధించి మార్కెట్‌లో అత్యంత చౌకగా లభించే పండు ఏదైనా ఉందంటే.. అది అరటిపండే. అలాంటి అరటి పండు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఎప్పుడైనా నిరసంగా అనిపిస్తే.. ఆ వెంటనే ఒక అరటి పండు తీసుకోవడం వల్ల కొన్ని సెకన్లలోనే శరీరానికి శక్తి అందినట్లు అవుతుంది. ఈ విషయం చాలా మందికి తెలిసిందే. అయితే అరటిపండ్లు తినడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వీటిని తీసుకోవడం అంత మంచిది కాదని నిపుణులు సూచిస్తున్నారు. అరటి పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అరటిపండ్లలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడం లో కీలక పాత్ర పోషిస్తుంది. శరీరంలోని ఎలక్ట్రోలైట్ల సమతుల్యతను కాపాడుతూ.. గుండె జబ్బులు మరియు స్ట్రోక్ వచ్చే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. అలాగే ఇందులోని మెగ్నీషియం కండరాల పనితీరును మెరుగుపరుస్తుంది. సాయంత్రం 4 నుంచి 6 గంటల మధ్య ఆకలిగా అనిపించినప్పుడు, జంక్ ఫుడ్ కు బదులుగా అరటిపండ్లు తినడం మంచి ఎంపికగా చెబుతున్నారు. అయితే.. అలెర్జీ, మధుమేహం, మూత్ర పిండాల సమస్యలు, ఉబ్బసం, జీర్ణ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి అరటి పండ్లకు దూరంగా ఉండటం.. లేదా పరిమితంగా తీసుకోవటం మంచిదని సూచిస్తున్నారు. బరువు తగ్గాలనుకునే వారితోపాటు డైట్ ఫాలో అయ్యేవారు అరటిపండ్లకు దూరంగా ఉండటం మంచిది. మరిన్ని కనుగొనండి రాజకీయ విశ్లేషణ ఆర్థిక సలహా కోర్సులు తెలుగు వార్తాపత్రికలు గిజ్మాట్ సమీక్షలు క్రీడా వార్తలు ఈ లక్షణాలు ఉంటే అరటిపండ్లకు దూరంగా ఉండాల్సిందే అరటిపండ్లను అధికంగా తినడం వల్ల బరువు పెరుగుతారు. ఇక షుగర్ వ్యాధిగ్రస్తులకు అరటి పండ్లు చాలా హానికరం. ఎందుకంటే వీటిలో సహజంగా చక్కెర ఉంటుంది. అలాగే ఉబ్బరం, గ్యాస్ట్రిక్, జీర్ణ సమస్యలను కలిగిస్తుంది. ఈ నేపథ్యంలో అరటి పండ్లను తీసుకోకపోవడం మంచిది. అలాగే ఖాళీ కడుపుతో అరటి పండ్లు తినడం వల్ల శరీరంలో పొటాషియం, మెగ్నీషియం స్థాయిలు పెరుగుతాయి. అందువల్ల వికారం లేదా వాంతులవుతాయి. దీంతో ఖాళీ కడుపుతో అరటి పండ్లు తీసుకోకూడదు. ఇక మూత్రపిండాల వ్యాధితో బాధపడే వారు సైతం అరటి పండ్లు తినకపోవడం మంచిది. వాటిలో పొటాషియం ఉంటుంది. ఇది మూత్రపిండాలపై మరింత ఒత్తిడిని కలిగిస్తుంది. దాంతో ఈ సమస్యతో ఇబ్బంది పడే వారు అరటి పండ్లు తీసుకోవడం మానుకోవాల్సి ఉంటుంది.

# పాలకూర రాగి ఇడ్లీ.. ఇలా చేసి తింటే రుచి మాత్రమేనా ఆరోగ్యం కూడా

పాలకూర రాగి ఇడ్లీ చాలా ఆరోగ్యకరమైన అల్పాహారంగా చెబుతారు. రాగి, పాలకూర శరీరానికి కావలసిన అనేక పోషకాలను అందిస్తాయి. ముఖ్యంగా రాగిలో క్యాల్షియం ఎక్కువగా ఉండటం వల్ల ఇది ఎముకలకు బలం చేకూరుస్తుంది. రాగిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి రాగి చాలా మంచి ఆహారం. రాగిలో గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. పాలకూర రాగి ఇడ్లీలు పాలకూరలో ఐరన్ అధికంగా ఉండడం వల్ల రక్తహీనత సమస్యను తగ్గించి మనం ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. ఇక పాలకూరలో ఉండే పోషకాలు విటమిన్లు, ఖనిజాలు మన శరీరానికి శక్తిని అందించి ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. అందుకే పాలకూర రాగి ఇడ్లీలను పిల్లలు, పెద్దలు, డయాబెటిస్ ఉన్నవారు కూడా ఇష్టంగా తినొచ్చు. పాలకూర రాగి ఇడ్లీ ని ఏవిధంగా తయారు చేయాలో ప్రస్తుతం తెలుసుకుందాం. మరిన్ని కనుగొనండి చక్కెర కావలసిన పదార్థాలు రాగి పిండి– ఒక కప్పు ఇడ్లీ రవ్వ– ఒక కప్పు పెరుగు– ఒక కప్పు పాలకూర – ఒక కప్పు సన్నగా తరిగినది ఉప్పు– రుచికి సరిపడా పచ్చిమిర్చి– రెండు జీలకర్ర– అర స్పూను బేకింగ్ సోడా– చిటికెడు తయారీ విధానం ముందుగా ఒక గిన్నెలో రాగి పిండి, ఇడ్లీ రవ్వ, పెరుగు వేసి బాగా కలుపుకోవాలి. ఇడ్లీ మిశ్రమంలా మరీ పలచగా లేకుండా, మరీ చిక్కగా లేకుండా చూసుకొని కలుపుకోవాలి. అవసరం అయితే కొంచెం నీళ్లు కూడా యాడ్ చేసుకోవచ్చు. ఇప్పుడు పాలకూర, అల్లం, పచ్చిమిర్చిలను సన్నగా తురిమి కానీ, మిక్సీ జార్లో మిక్సీ చేసుకుని ఇడ్లీ మిశ్రమంలో కలపాలి.



# స్పోర్ట్స్ న్యూస్

## వీళ్లున్నారే.. ఎస్ఆర్‌హెచ్ బీపీ పెంచుతున్నారు



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 19వ సీజన్ దగ్గరికొచ్చింది. ఈ నెల 28న ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు- సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) మధ్య జరుగనుంది. ఈ ఐపీఎల్ ఓపెనర్ కు బెంగళూరు ఎం చిన్నస్వామి స్టేడియం ఆతిథ్యాన్ని ఇవ్వనుంది. ప్రస్తుతం 10 జట్లు తమ సన్నాహకాల్లో నిమగ్నం అయ్యాయి. ప్లేయర్లందరూ తమ జట్లతో కలుస్తున్నారు. ముమ్మరంగా ప్రాక్టీస్ సాగిస్తోన్నారు. ఈ పరిస్థితుల మధ్య కీలక ఆటగాళ్ల గాయాలు బీపీ పెంచుతున్నాయి. ఐపీఎల్ ప్రారంభానికి ముందు ఆస్ట్రేలియా స్టార్ పేస్ బౌలర్లు మిచెల్ స్టార్క్, పాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్ టోర్నమెంట్ కు దూరం అయ్యారు. ఆరంభ మ్యాచ్ లకు అందుబాటులో ఉండట్లేదు. ఇది దాదాపుగా అన్ని జట్లకూ పెద్ద సమస్య. ప్రత్యేకించి సన్ రైజర్స్ హైదరాబాద్ కు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కీలక ప్లేయర్లు దూరం కావడం వల్ల ఆ జట్టు అంచనాలను తలకిందులు చేస్తోంది. తమ ప్లాన్ ను మార్చుకోవాల్సి వస్తోంది. ఆస్ట్రేలియాకు చెందిన సన్‌రైజర్స్ హైదరాబాద్ రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమిన్స్ వెన్నునొప్పి గాయంతో బాధపడుతున్నాడు. ఆసీస్ కే చెందిన ఆర్సీబీ బౌలింగ్ పిల్లర్ జోష్ హేజిల్‌వుడ్ దీ అదే దారి. అతను హామ్‌స్ట్రింగ్, అకిలెస్ టెండినిటిస్ (మడమ నరం వాపు) నుంచి కోలుకుంటున్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్ కూ ఈ బెడద తప్పట్లేదు. తొలి మ్యాచ్‌లలో మిచెల్ స్టార్క్ ఆడట్లేదు. ఇటీవలి కాలంలో విపరీతంగా టెస్ట్ క్రికెట్ ఆడాడు. దీంతో కొంత విశ్రాంతి తీసుకుంటోన్నాడు. ఈ ముగ్గురు పేస్ బౌలర్లు ప్రారంభ మ్యాచ్ లకు దూరం అయ్యారు కూడా. అదే సమయంలో ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ జాక్ ఎడ్వర్డ్స్ కూడా ఈ ఐపీఎల్ సీజన్‌కు దూరం అయ్యాడు. కాలి గాయం కారణంగా ఆడట్లేదు. సన్‌రైజర్స్ హైదరాబాద్ కు ప్రాతినిథ్యాన్ని వహిస్తోన్న ఎడ్వర్డ్స్ కు ఇది తొలి ఐపీఎల్ సీజన్. రూ. 3 కోట్లకు బిడ్డింగ్ వార్‌లో దక్కించుకుంది కావ్యా మారన్. చెన్నై సూపర్ కింగ్స్‌తో పోటీ పడి అతన్ని సొంతం చేసుకుంది. 31 ఏళ్ల ఎడ్వర్డ్స్ జనవరిలో పాకిస్తాన్‌తో జరిగిన ఆస్ట్రేలియా పర్యటనలో అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. బిగ్ బాష్ లీగ్‌లో సిడ్నీ సిక్సర్స్ తరఫున 13 మ్యాచ్‌లలో 19 వికెట్లు, 133 పరుగులతో ఆకట్టుకునే ప్రదర్శన కనబరిచాడు. మేజర్ లీగ్ క్రికెట్‌లో వాషింగ్టన్ ఫ్రీడమ్ తరఫున 12 మ్యాచ్‌లలో 14 వికెట్లు, 152 పరుగులు చేసి తన సత్తా చాటాడు. ఎడ్వర్డ్స్ గాయంతో సన్ రైజర్స్ విదేశీ ఆటగాళ్ల కోటా మరింత బలహీనపడింది. కెప్టెన్ ప్యాట్ కమిన్స్ సీజన్ తొలి మ్యాచ్‌లకు దూరం కానుండగా, ఫాస్ట్ బౌలర్ ఇషాన్ మలింగ ఫిట్‌నెస్‌పైనా సందేహాలున్నాయి. ' చెన్నై సూపర్ కింగ్స్ కూ ఇదే పరిస్థితి తప్పట్లేదు. ఫాస్ట్ బౌలర్ నాథన్ ఎల్లిస్ హామ్‌స్ట్రింగ్ గాయం కారణంగా ఈ సీజన్ మొత్తం దూరం కానున్నాడు. టీ20 ప్రపంచ కప్ ముందు ఎల్లిస్ ఎదుర్కొన్న పాత హామ్‌స్ట్రింగ్ గాయం తిరిగి తిరగబెట్టడమే దీనికి కారణం. ఇటీవలే హోబర్ట్‌లో జరిగిన వన్డే కప్ ఫైనల్ సందర్భంగా ఈ గాయం మళ్ళీ తీవ్రమైంది. ఇప్పుడు అతని రీప్లేస్‌మెంట్ కోసం చూస్తోంది సీఎస్కే. ఎల్లిస్ దూరం కావడంతో డెత్ ఓవర్ల స్పెషలిస్ట్ బౌలర్ లేని లోటు ఏర్పడింది. క్రికెట్ ఆస్ట్రేలియా తమ ముఖ్యమైన పేస్ బౌలర్ల విషయంలో ఎటువంటి రిస్క్ తీసుకోవడానికి ఇష్టపడడం లేదు. రాబోయే 12 నెలల్లో ఆస్ట్రేలియా జట్టు దాదాపు 21 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఇందులో భారత్, ఇంగ్లాండ్, సౌత్ ఆఫ్రికా వంటి దేశాలతో జరిగే పెద్ద పర్యటనలు ఉన్నాయి.

## ఇగో తగ్గని ప్లేయర్లు.. దిక్కులేని బోర్డు.. పాక్ క్రికెట్‌ను ముంచేది వీళ్లేనా?

పాకిస్థాన్ క్రికెట్ ప్రస్తుతం అత్యంత దారుణ పరిస్థితుల్లో ఉంది. టీ20 ప్రపంచ కప్ 2026లో సెమీఫైనల్‌కు చేరలేకపోవడం, ఆపై బంగ్లాదేశ్ జట్టుతో జరిగిన వన్డే సిరీస్‌లో ఘోర పరాజయం పాలవ్వడంపై అభిమానులతో పాటు మాజీ ఆటగాళ్లు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాకిస్థాన్ క్రికెట్ జట్టు వరుస వైఫల్యాలపై పాక్ వెటరన్ బ్యాటర్ అహ్మద్ షెహజాద్ మండిపడ్డాడు. పీసీబీ చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ నేతృత్వంలోని బోర్డు ఆటగాళ్ల ముందు మోకరిల్లుతోందని తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా పీసీబీ తీరును ఎండగట్టాడు. ఆ 6-8 మందే పాక్ క్రికెట్‌ను శాసిస్తున్నారు.. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు గత ఐదు నుంచి ఏడేళ్లుగా కేవలం 6-8 మంది ఆటగాళ్లను మాత్రమే బ్రాండ్‌లుగా ప్రచారం చేస్తోందని షెహజాద్ విమర్శించాడు. "వీరే పీఎస్ఎల్ ఫేస్, వీరే పాకిస్థాన్ టీమ్ ఫేస్ అని మీరు నమ్మబలికారు. వీరు పాకిస్థాన్ తలరాతను మారుస్తారా? వీరికి స్పాన్సర్‌షిప్‌లు ఇచ్చారు, కెప్టెన్సీలు కట్టబెట్టారు. మొత్తం జట్టును ఆ కొద్దిమంది ఆటగాళ్లకు, వారి ఏజెంట్లకు అప్పగించారు" అని అహ్మద్ షెహజాద్ మండిపడ్డాడు. జట్టు ప్రయోజనాల కంటే వ్యక్తిగత ప్రయోజనాలకే ఆటగాళ్లు ప్రాధాన్యత ఇస్తున్నారని అహ్మద్ షెహజాద్ ఆరోపించాడు. "ఆటగాళ్లు ఎంజాయ్ చేశారు, పార్టీలు చేసుకున్నారు, తమ జేబులు నింపుకున్నారు.. కానీ పాకిస్థాన్‌కు ఒక్క విజయాన్ని కూడా అందించలేకపోయారు. పైగా ఓటమికి బాధ్యత వహించడానికి ఎవరూ సిద్ధంగా లేరు. ఇప్పటికీ బ్లేమ్ గేమ్ (ఒకరిపై ఒకరు నిందలు వేసుకోవడం) ఆడుతున్నారు తప్ప.. వారి ఇగో మాత్రం తగ్గడం లేదు" అని షెహజాద్ దుయ్యబట్టాడు. బలహీనమైన బోర్డు: అహ్మద్ షెహజాద్



ఘాటు విమర్శలు మొహ్సిన్ నఖ్వీ నేతృత్వంలోని ప్రస్తుత పీసీబీని తాను చూసిన అత్యంత బలహీనమైన బోర్డుగా అహ్మద్ షెహజాద్ అభివర్ణించాడు. "బోర్డు దగ్గర అధికారం ఉంది, కానీ నిర్ణయాలు తీసుకునేటప్పుడు మాత్రం ఆటగాళ్ల ముందు మోకరిల్లుతోంది. ప్రతి టోర్నీ తర్వాత ఏదో ఒక కొత్త ట్రిక్ ప్లే చేయడం బోర్డుకు అలవాటుగా మారింది తప్ప, సమర్థులైన కొత్త ఆటగాళ్లను జట్టులోకి తీసుకురావడం లేదు." అని అహ్మద్ షెహజాద్ విమర్శించాడు. పాకిస్థాన్ క్రికెట్ వ్యవస్థలో పారదర్శకత లోపించిందని, కేవలం కొందరు ఆటగాళ్ల చుట్టూనే బోర్డు తిరుగుతోందని షెహజాద్ చేసిన కామెంట్స్ ఇప్పుడు పాక్ క్రికెట్ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. బోర్డు తన పంథాను మార్చుకోకపోతే పాక్ క్రికెట్ మరింత పతనమవ్వడం ఖాయమని ఆయన హెచ్చరించాడు.

## బ్యాటింగ్.. బ్లాక్‌బస్టర్

భారీ హిట్టర్లు.. మెరుగైన బౌలింగ్ విభాగంతో ఎంతటి జట్టుకైనా సవాల్ విసరగల టీమ్ లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ (ఎల్ఎ?సజీ). 2022లో మెగా లీగ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన లఖ్‌నవూ తొలి రెండు సీజన్లలో ప్లేఆ?ఫ్సకు చేరినా.. 2024లో ఏడో స్థానానికే పరిమితమైంది. ఈ క్రమంలో కెప్టెన్ రాహుల్‌ను వదులుకొని.. 2025లో రిషభ్ పంత్‌ను రూ. 27 కోట్లకు ఖరీదు చేసినా ప్రయోజనం లేకపోయింది. మరోసారి ఆ టీమ్ ఏడో స్థానానికే పరిమితమైంది. అయితే, లోటుపాట్లను సరిదిద్దుకొని ఈసారి టైటిల్ నెగ్గాలనే పట్టుదలలో లఖ్‌నవూ ఉంది. కెప్టెన్ పంత్ అందుకు తగిన విధంగా శ్రమిస్తున్నాడు. తన బ్యాటింగ్‌తోపాటు ఫిట్‌నె?సపై శ్రద్ధ కనబరుస్తున్నాడు. జోస్ ఇన్‌గ్లి?స రాకతో బ్యాటింగ్ డెప్త్ పెరిగింది. షమి, అవేశ్ ఖాన్, మయాంక్ యాదవ్ పేస్ భారాన్ని మోయనుండగా.. హసరంగ స్పిన్ మాయాజాలం ప్లస్ కానుంది. నికోలస్ పూరన్, మిచెల్ మార్ష్, పంత్, మార్‌క్రమ్, ఆయుష్ బదోనితో బ్యాటింగ్ బలంగా కనిపిస్తోంది. జట్టు లోగోనూ కూడా సరికొత్తగా డిజైన్ చేశారు.బలాలు: విధ్వంసం సృష్టించగలిగే టాపార్డర్. మార్‌క్రమ్, మార్ష్, ఇన్‌గ్లి?స, పంత్, పూరన్ నిలబడితే భారీ స్కోర్లు ఖాయం. మార్‌క్రమ్ జట్టులో నిలకడ తీసుకురానుండగా.. ఇన్‌గ్లి?స జోరు కొనసాగించనున్నాడు. మిడిలార్డర్‌లో పంత్, పూరన్ కీలకం. గత సీజన్‌తో పోల్చితే బౌలింగ్ విభాగం మెరుగ్గా కనిపిస్తోంది. షమి అనుభవం జట్టుకు అదనపు బలం. ఇక,




మయాంక్ తన పేస్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను భయపెడతాడు. హసరంగ వికెట్ టేకర్. మొత్తంగా చూస్తే జట్టు సమతుల్యంగా కనిపిస్తోంది.బలహీనతలు: అందరూ భారీ హిట్టర్లు కావడం వల్ల అంతా సాఫీగా సాగితే ఎదురుండదు. కానీ, ఏదైనా తేడా జరిగితే.. నిలబడి జట్టును ఆదుకొనే ప్లేయర్ ఎవరా? అని చూడాల్సిన పరిస్థితి. ఒత్తిడిని ఎదుర్కొంటూ నిలదొక్కుకోగలిగే విధంగా జట్టు తయారు కావాలి. లోయర్ మిడిలార్డర్ మరింతగా మెరుగుపడాలి. ఇక, పేసర్లు షమి, మయాంక్‌పై అతిగా ఆధారపడడం కూడా ఒక బలహీనతగా చెప్పుకోవాలి.అంచనా: గత రెండు సీజన్లతో పోల్చితే ఈసారి లఖ్‌నవూ మెరుగైన ప్రదర్శనతో ప్లేఆఫ్స్ దశకు చేరే అవకాశాలున్నాయి.జట్టు:బ్యాటర్లు: రిషభ్ పంత్ (కెప్టెన్), నికోలస్ పూరన్, జోష్ ఇన్‌గ్లి?స, మార్‌క్రమ్, హిమ్మత్ సింగ్, మాథ్యూ బ్రిజ్‌టెక్, అక్షత్ రఘువంశీ, ముకుల్ చౌదరి.ఆల్‌రౌండర్లు: మిచెల్ మార్ష్, హసరంగ, బదోని, అబ్దుల్ సమద్, షాబాజ్ అహ్మద్, అర్షిన్ కులకర్ణి.బౌలర్లు: షమి, మయాంక్, అన్రిచ్ నోకియా, అవేశ్ ఖాన్, సిద్దార్థ్, మొహిసిన్ ఖాన్, దిగ్వేష్ రాఠీ, ఆకాంక్ష్ సింగ్, ప్రిన్స్ యాదవ్, అర్జున్ టెండూల్కర్, నమన్ తివారి.లఖ్‌నవూ: సచిన్ తనయుడు అర్జున్ టెండూల్కర్ బ్యాట్‌ను చూసి లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్ షాకయ్యాడు. ఎందుకంటే.. ఈ యువ ఆల్‌రౌండర్ బ్యాట్ ఏకంగా 1220 గ్రాముల అధిక బరువుతో ఉందట. ఇది పంత్ బ్యాట్ బరువుకన్నా ఎక్కువే. ఈ ఇద్దరి బ్యాట్ల సంభాషణను ఎల్ఎ?సజీ జట్టు వీడియో ద్వారా షేర్ చేసింది. 'నా బ్యాట్ 1220 గ్రాములుంటుంది. 1200 గ్రాములకంటే తక్కువ బరువున్న బ్యాట్‌ను నేను వాడను. పాపా (సచిన్) అయితే 1310-1315 గ్రాముల బరువున్న బ్యాట్ వాడేవాడు' అని పంత్‌తో అర్జున్ అన్నాడు.

## మూడో టీ20లో దక్షిణాఫ్రికాపై 8 వికెట్ల తేడాతో కివీస్ గెలుపు



ఆక్లాండ్: దక్షిణాఫ్రికాతో జరిగిన మూడో టీ20 మ్యాచ్(ఔజి లబ గాం)లో న్యూజిలాండ్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆక్లాండ్‌లో జరిగిన మ్యాచ్‌లో ఫస్ట్ బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి కేవలం 136 రన్స్ మాత్రమే చేసింది. ఆ తర్వాత స్వల్ప టార్గెట్‌తో బరిలోకి దిగిన కివీస్ కేవలం 16.2 ఓవర్లలో టార్గెట్‌ను అందుకున్నది. కివీస్ ఓపెనర్ టామ్ లాథమ్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అతను 63 రన్స్ చేశాడు. తొలి వికెట్‌కు డేవాన్ కాన్వేతో కలిసి 96 పరుగులు జోడించారు. కాన్వే 39 పరుగులు చేయగా, లాథమ్ టీ20ల్లో నాలుగవ హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. మరో 22 బంతులు మిగిలి ఉండగానే కివీస్ విజయాన్ని అందుకున్నది. దీంతో అయిదు మ్యాచ్‌ల సిరీస్‌లో కివీస్ 2-1 తేడాతో ఆధిక్యాన్ని సాధించింది. కివీస్ బౌలర్ లాకీ ఫెర్గూసన్ అత్యద్భుతంగా బౌలింగ్ చేశాడు. చాలా కట్టుదిట్టంగా అతను బౌలింగ్ చేసి 4 ఓవర్లలో ఒక వికెట్ తీసి కేవలం 9 రన్స్ మాత్రమే ఇచ్చాడు. బెస్ట్ బౌలింగ్ చేసిన ఫెర్గూసన్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది.

## భారత్‌లో వరల్డ్ ఇండోర్ అథ్లెటిక్స్




న్యూఢిల్లీ: భారత్ మరో ప్రతిష్టాత్మక క్రీడాటోర్నీకి ఆతిథ్యమివ్వబోతున్నది. ఇప్పటికే 2030 కామన్వెల్త్ గేమ్స్ ఆతిథ్య హక్కులు దక్కించుకున్న భారత్ తాజాగా 2028 వరల్డ్ ఇండోర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ టోర్నీకి వేదిక కాబోతున్నది. గురువారం టూరన్(పోలండ్) వేదికగా జరిగిన వరల్డ్ అథ్లెటిక్స్ కౌన్సిల్ మీటింగ్‌లో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని వరల్డ్ అథ్లెటిక్స్ ఉపాధ్యక్షుడు అదిల్లె సుమరివాల ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయితే మెగాటోర్నీకి ఆతిథ్యమివ్వనున్న భువనేశ్వర్‌లో కళింగ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ స్టేడియం కాంప్లెక్స్‌ను ఇద్దరు సభ్యులతో కూడిన వరల్డ్ అథ్లెటిక్స్ బృందం పరిశీలించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.రెండేండ్ల తర్వాత జరిగే టోర్నీలో మొత్తం 26 ఈవెంట్లలో అథ్లెట్లు పోటీపడనున్నారు. పురుషులకు 13, మహిళలకు 13 విభాగాల చొప్పున కేటాయించారు. ఇందులో 60మీ, 400మీ, 800మీ, 1500మీ, 3000మీ, 60మీ హార్డిల్స్, 4వీ 400 రిలే, హైజంప్, పోల్‌వాల్ట్, లాంగ్‌జంప్, ట్రిపుల్ జంప్, షాట్‌పుట్, హెప్టాథ్లాన్‌కు చోటు కల్పించారు. దేశంలో అథ్లెటిక్స్‌కు పెరుగుతున్న ఆదరణకు ఇది ఉదాహరణ అని జాతీయ అథ్లెటిక్స్ అసోసియేషన్(ఏఎఫ్ఐ) అధ్యక్షుడు బాహుదూర్‌సింగ్ తెలిపారు. ఇదిలా ఉంటే 2028 ఏషియన్ ఇండోర్ అథ్లెటిక్స్ టోర్నీకి కూడా భారత్ వేదికయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## ఫేక్ వీడియోలపై హైకోర్టుకు..

న్యూఢిల్లీ: కృత్రిమ మేధ (ఏఐ) సహాయంతో డీప్‌ఫేక్ వీడియోలు సృష్టించి, తన పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగిస్తున్నారంటూ భారత క్రికెట్ జట్టు కోచ్ గౌతం గంభీర్ కోర్టును ఆశ్రయించాడు. ఆన్‌లైన్‌లో తన పేరు, ముఖం, గొంతును సైతం ఉపయోగించి నకిలీ వీడియోలు, అనధికారిక కంటెంట్ పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తంచేశాడు. దీనిపై 16 మందిని ప్రతివాదులుగా పేర్కొంటూ ఢిల్లీ హైకోర్టులో గంభీర్ పిటిషన్ దాఖలు చేశాడు. నకిలీ వీడియోలను తక్షణమే తొలగించేందుకు ఆదేశాలు ఇవ్వడమే కాకుండా, రూ.2.5 కోట్ల నష్టపరిహారం ఇప్పించాలని కోరాడు. తను ప్రధాన కోచ్ పదవికి రాజీనామా చేసినట్టు, సీనియర్ ఆటగాళ్లపై అసభ్యకరంగా మాట్లాడినట్టు సోషల్ మీడియాలో గంభీర్ ఫేక్ వీడియోలు చక్కర్లు కొడుతుండగా.. వీటికి లక్షల్లో వ్యూస్ ఉండడం గమనార్హం.



## ఐర్లాండ్‌తో టీ20 సిరీస్

న్యూఢిల్లీ: టీ20 వరల్డ్ చాంపియన్ భారత క్రికెట్ జట్టు జూన్‌లో ఐర్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. అయితే పూర్తి షెడ్యూల్‌ను ఇంకా ప్రకటించాల్సి ఉంది. ఆ తర్వాత జట్టు పరిమిత ఓవర్ల సిరీస్ కోసం ఇంగ్లండ్‌కు వెళ్తుంది. మరోవైపు మెగా టోర్నీలో తమ జట్టు పేలవ ప్రదర్శనకు బాధ్యత వహిస్తూ ఐర్లాండ్ కెప్టెన్సీకి పాల్ స్టిర్లింగ్ రాజీనామా చేశాడు. కొత్త కెప్టెన్‌ను త్వరలోనే నియమిస్తామని ఐర్లాండ్ క్రికెట్ బోర్డు పేర్కొంది.






# వివాదంలో సర్కే చునర్ తేరీ సాంగ్




కన్నడ నటుడు ధ్రువ సర్జా కథానాయకుడిగా ప్రేమ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పాన్-ఇండియా చిత్రం 'ఐఆ: ది డెవిల్' భారీ వివాదంలో చిక్కుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలోని 'సర్కే చునర్ తేరి సర్కే' అనే స్పెషల్ సాంగ్ అశ్లీలంగా ఉందంటూ సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ పాటపై నిషేధం విధించాలని కోరుతూ ముంబైకి చెందిన ప్రముఖ న్యాయవాది వినీత్ జిందాల్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్‌తో పాటు సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు చేశాడు. ఈ పాటలోని సాహిత్యం మరియు దృశ్యాలు అత్యంత అశ్లీలంగా, అసభ్యకరంగా ఉన్నాయని, ముఖ్యంగా మైనర్లకు హాని కలిగించే విధంగా ఉన్నాయని జిందాల్ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. యూట్యూబ్ మరియు ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో విచ్చలవిడిగా ప్రచారంలో ఉన్న ఈ పాట, పబ్లిక్ డెన్సీని దెబ్బతీసేలా ఉందని ఆరోపించారు. ఈ పాటలో ఉపయోగించిన పదజాలం మరియు నృత్య రీతులు రెచ్చగొట్టేలా ఉన్నాయని, ఇది సమాజంలో అసభ్యతను ప్రోత్సహిస్తుందని జిందాల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పాటకు సాహిత్యం రాసిన రాకీబ్ ఆలం, దర్శకుడు ప్రేమ్, సంగీత దర్శకుడు అర్జున్ జన్య మరియు గాయని మంగ్లీ వంటి వారిని కూడా ఈ ఫిర్యాదులో ప్రస్తావించాడు. ఇప్పటికే ఈ అంశంపై ఢిల్లీ పోలీస్ సైబర్ సెల్‌లో కూడా విడిగా క్రిమినల్ ఫిర్యాదు నమోదైందని, పిల్లల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అన్ని డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల నుండి ఈ పాటను వెంటనే తొలగించాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు.

# వ్యక్తిగత జీవితాలపై కెమెరాల కన్ను


## ముంబై నుంచి చెన్నైకి పాకిన జాడ్యం

## విజయ్, త్రిషల వ్యవహారంపై ఖుష్బూ

విజయ్, త్రిషల గురించి కొన్ని రోజులుగా వస్తోన్న వార్తలపై నటి ఖుష్బూ మరోమారు స్పందించారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో త్రిష గురించి మాట్లాడుతూ.. ఆమె చాలా హుందాగా ఉంటుందన్నారు. తెలియని వారు చేసే కామెంట్స్ గురించి ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. 'ప్రస్తుతం మనం ఎలాంటి రోజుల్లో ఉన్నామంటే.. ఎవరైనా తుమ్మినా వాళ్లను నిందించేస్తున్నాం. ఇది చాలా దురదృష్టకరం. నాకు విజయ్, త్రిష ఇద్దరూ బాగా తెలుసు. ముఖ్యంగా త్రిష నాకు చాలా సన్నిహితురాలు. నాకు తెలిసిన గొప్ప మహిళల్లో తను ఒకరు. ఎంతో మృదుస్వభావి అని చెప్పారు. ఇక రూమర్స్ సృష్టించేవారు, ఫొటో గ్రాఫర్లను ఉద్దేశించి ఖుష్బూ మాట్లాడుతూ.. ఈ ఫొటోగ్రాఫర్లు ప్రతిచోటా సెలబ్రిటీల వెనకపడటం అనేది ముంబయిలో చూస్తుంటాం. ఇప్పుడు ఆ సంస్కృతి చెన్నైలో కూడా మొదలవడం బాధాకరం. ఎదుటివారి వ్యక్తిగత జీవితాల గురించి కామెంట్స్ చేసేవారు.. తమ సమస్యల కంటే ఇతరుల జీవితాల్లో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికే ఇష్టపడతారు. ఒకరి గురించి తప్పుగా మాట్లాడుతూ వారు ఒక రకమైన పైశాచిక ఆనందాన్ని పొందుతుంటారు. ఇలాంటి కామెంట్స్ చేసేవారిలో 99.9 శాతం మంది ఎవరో కూడా మనకు తెలియదు. అలాంటివారు చేసే వ్యాఖ్యలకు స్పందిస్తూ మన విలువైన సమయాన్ని వృథా చేసుకోవాల్సిన అవసరం లేదని నేను భావిస్తున్నాను అని ఖుష్బూ అన్నారు. ఇటీవల కూడా ఖుష్బూ వీరిద్దరి గురించి మాట్లాడారు. 'ఈ వ్యవహారంతో ప్రజలకు ఏం సంబంధం ఉందో నాకు అర్థంకావట్లేదు. అది వారి వ్యక్తిగతం. దీనిని ఎందుకు పెద్ద విషయంలా చూస్తున్నారు?' అని పేర్కొన్నారు.




# యాదృచ్ఛికం కాదు.. దైవానుగ్రహంతోనే!



సంగీత ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న దేవీ శ్రీ ప్రసాద్ ఇప్పుడు కొత్త ప్రయాణానికి సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. ఎన్నో బ్లాక్‌బస్టర్ సినిమాలకు సంగీతం అందించి ప్రేక్షకులను అలరించిన ఆయన, తాజాగా హీరోగా మారేందుకు అడుగులు వేస్తుండటం సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. రీసెంట్ గా జరిగిన ఓ అవార్డ్స్ ఫంక్షన్ లో తన నటనా ప్రయాణంపై స్పందించిన దేవీ శ్రీ ప్రసాద్, తాను ఇప్పటివరకు ఎందుకు నటన వైపు రాలేదో స్పష్టంగా చెప్పారు. నిబి ఎగ్జైట్‌మెంట్ లేనిది ఏ పనీ చేయను చాలా మంది దర్శకులు, నిర్మాతలు తనను హీరోగా నటించమని అడిగారని, అయితే తనను నిజంగా ఎగ్జైట్ చేసే కథ మాత్రం దొరకలేదని పేర్కొన్నారు. ఎంత పెద్ద అవకాశం వచ్చినా, ఎగ్జైట్‌మెంట్ లేకపోతే ఏ పనినీ చేయలేనని, అందుకే ఇన్నాళ్లూ తాను హీరోగా మారలేదని, చూద్దాంలే అనుకుంటున్న టైమ్ లో తాను ఎల్లమ్మ కథను విన్నానని, ఆ తర్వాత పరిస్థితి మొత్తం మారిపోయింది డీఎస్పీ చెప్పారు. 5 నిమిషాల్లోనే కనెక్ట్ అయ్యా అసలు నిజమేంటి? స్క్రిప్ట్ వినడం మొదలుపెట్టిన ఐదు నిమిషాల్లోనే ఈ సినిమా మనం చేయాల్సిందే అనిపించిందని, ఆ కథలో ఉన్న భావోద్వేగం, ఆధ్యాత్మికత తనను వెంటనే కనెక్ట్ అయ్యేలా చేశాయని చెప్పారు. ఎల్లమ్మ కథను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, ఇది మామూలు కమర్షియల్ సినిమా కాదని, ఒక ప్రత్యేక అనుభూతిని అందించే కథగా భావిస్తున్నానని తెలిపారు. ఎప్పుడూ అమ్మవారి ఆశీస్సులతోనే! ఈ సందర్భంగా దేవీ శ్రీ మరో ఇంట్రెస్టింగ్ విషయాన్ని కూడా డీఎస్పీ గుర్తుచేశారు. మ్యూజిక్ డైరెక్టర్ గా తన తొలి సినిమా దేవి కూడా అమ్మవారి నేపథ్యంతోనే వచ్చిందని, ఇప్పుడు హీరోగా చేస్తున్న తొలి సినిమా కూడా అమ్మవారి పేరుతో ఉండటం ఒక మంచి శకునంగా భావిస్తున్నానని చెప్పారు. ఈ అనుసంధానం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందని, ఇది యాదృచ్ఛికం కాకుండా దైవానుగ్రహమేనని దేవీశ్రీ అభిప్రాయపడ్డారు. ఇండియన్ సినిమాకు గ్లోబల్ క్రేజ్ ఇదే! మరో మెట్టు ఎక్కబోతున్నా ఈ సినిమాతో తాను మరో మెట్టు ఎక్కబోతున్నానని, అమ్మవారి ఆశీస్సులతో ఈ ప్రాజెక్ట్‌లో పాల్గొంటున్న అందరికీ మంచి జరుగుతుందని నమ్ముతున్నానని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే తన కెరీర్‌లోని మరో ముఖ్య ఘట్టాన్ని కూడా డీఎస్పీ ప్రస్తావించారు. తన 50వ సినిమా ఢమరుకం అని, అది కూడా శివుని సినిమా అని, ఆ సినిమాకు సంబంధించి కూడా ఇదే వేదికపై అవార్డు అందుకోవడం తనకు ప్రత్యేక అనుభూతిని ఇచ్చిందని గుర్తుచేసుకున్నారు. మొత్తానికి, సంగీత దర్శకుడిగా అపార విజయాలను అందుకున్న దేవీ శ్రీ ప్రసాద్ ఇప్పుడు నటుడిగా ప్రేక్షకుల ముందుకు రానుండటం అందరినీ ఎంతో ఎగ్జైట్ చేస్తోంది. ఎల్లమ్మతో ఆయన హీరోగా ఎలాంటి మ్యాజిక్ చేస్తారో అన్నదానిపై ఇప్పుడు అందరి దృష్టి ఉంది.





# జాక్ పాట్ కొట్టిన రియా కపూర్..ఏకంగా 4వేల కోట్ల బడ్జెట్ మూవీలో

భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న 'రామాయణం' సినిమాలో నటించే ఛాన్స్ రావడం అంటే మామూలు విషయం కాదు. తాజాగా నటి రియా కపూర్ ఈ మెగా ప్రాజెక్టులో తాను భాగమయ్యానని ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచింది. రణబీర్ కపూర్ సరసన కీలక సీన్లలో కనిపిస్తానని ఆమె చెప్పడంతో సోషల్ మీడియాలో ఒక్కసారిగా చర్చ మొదలైంది. అసలు ఆమె పోషిస్తున్న పాత్ర ఏంటి? ఫ్యాన్స్ ఏమనుకుంటున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. రణబీర్ కపూర్‌తో స్క్రీన్ షేరింగ్: రణబీర్ కపూర్ 'రాముడి' పాత్రలో నటిస్తున్న ఈ ప్రతిష్ఠాత్మక చిత్రంలో తనకు చాలా ముఖ్యమైన రోల్ దక్కిందని రియా కపూర్ స్వయంగా వెల్లడించింది. కేవలం చిన్న పాత్ర మాత్రమే కాకుండా, కథను మలుపు తిప్పే కీలక సన్నివేశాల్లో తాను కనిపిస్తానని ఆమె పేర్కొంది. ఇక ముఖ్యంగా రణబీర్ కపూర్‌తో కలిసి నటించే సీన్స్ సినిమాకు హైలైట్‌గా ఉంటాయని చెప్పడంతో అటు బాలీవుడ్, ఇటు టాలీవుడ్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెరిగిపోయింది. అయితే తన క్యారెక్టర్ పేరును మాత్రం ఆమె ప్రస్తుతం సస్పెన్స్‌గా ఉంచింది. సోషల్ మీడియాలో ఫ్యాన్ థియరీస్: రియా కపూర్ ప్రకటన వచ్చినప్పటి నుండి సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. రామాయణంలో ఆమె ఏ పాత్రలో కనిపించవచ్చు అనే దానిపై ఫ్యాన్స్ చర్చించుకుంటున్నారు. కొందరేమో ఆమె 'అహల్య' పాత్రలో కనిపిస్తుందని అంటుంటే, మరికొందరేమో రాముడి సోదరి 'శాంత' పాత్రలో నటించే అవకాశం ఉందని గెస్ చేస్తున్నారు. అధికారికంగా చిత్ర యూనిట్ నుండి ఎలాంటి కన్ఫర్మేషన్ లేకపోయినా, ఈ రూమర్లు మాత్రం నెట్టింట తెగ హల్చల్ చేస్తున్నాయి.ఆడియన్స్‌లో నెలకొన్న సందేహాలు: ఇక ఒకవైపు ఆసక్తి ఉన్నా, మరోవైపు కొంతమంది నెటిజన్లు రియా కపూర్ మాటలపై సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. రియా ఇప్పటివరకు కొన్ని సౌత్ సినిమాల్లో నటించినప్పటికీ, పాన్ ఇండియా స్థాయిలో పెద్దగా గుర్తింపు లేదు. అంత పెద్ద స్టార్ కాస్ట్ ఉన్న 4వేల కోట్ల సినిమా లో ఈమెకు అంతటి ప్రాముఖ్యత ఉన్న పాత్ర ఇస్తారా? అని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఆమె చెప్పేవి నిజమేనా లేక కేవలం పబ్లిసిటీ కోసమే ఇలా అంటున్నారా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. మేకర్స్ ప్రకటన వచ్చే వరకు ఈ సస్పెన్స్ కొనసాగేలా ఉంది. అఫీషియల్ అనౌన్స్‌మెంట్ కోసం ఎదురుచూపులు: నితేష్ తివారీ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలో యష్, సాయి పల్లవి వంటి దిగ్గజ తారలు నటిస్తున్నారు. 2026 దీపావళికి మొదటి భాగం విడుదల కానున్న తరుణంలో, రియా కపూర్ పాత్రపై స్పష్టత రావాలంటే అఫీషియల్ టీజర్ లేదా పోస్టర్ రావాల్సిందే. ఒకవేళ ఆమె చెప్పింది నిజమైతే మాత్రం రియా కెరీర్‌కు ఇది ఒక పెద్ద టర్నింగ్ పాయింట్ అవుతుంది అనడంలో సందేహం లేదు. ఇక ఏది ఏమైనా 'రామాయణం' అప్‌డేట్స్ కోసం ప్రేక్షకులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**